

ఘణపురం ఆనకట్టకు

జలసిరి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

మెదక్

మంగళవారం 29 ఆగస్టు 2017



అల్లాదుర్గంలో ఈ-పాస్‌యంత్రం పనిచేయకపోవడంతో రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారుల పడిగాపులు

- రేషన్ పంపిణీకి సాంకేతిక సమస్యలు
- నెట్‌వర్క్ సమస్యతో మొరాయిస్తున్న మెషీన్లు
- 28 రోజుల్లో 75 శాతమే పంపిణి
- ఈ నెల 31 వరకు గడువు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- నిర్వాహకులకూ తప్పని అవస్థలు

ఈ-పాస్

కుయ్యో.. మొర్రో

5 లో

రేషన్ పంపిణీలో అక్రమాలకు కళ్లెం వేసేందుకు ఈనెల నుంచి అందుబాటు లోకి తెచ్చిన ఈ-పాస్ విధానంలో సరుకుల పంపిణీకి సాంకేతిక సమస్య అవరోధంగా మారుతోంది. సాధారణ సమయాల్లో ఇప్పటికే సరుకుల పంపిణీ పూర్తికావాల్సింది. అయితే నెల గడుస్తున్నా లబ్ధిదారులకు సరుకులు ఇంకా అందలేదు. సకాలంలో సరుకులందక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. జిల్లా అధి కారులు కూడా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ ఈనెల 31లోగా పంపిణీ లక్ష్యం చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



ఈ-పాస్ యంత్రంపై వేలిముద్ర వేస్తున్న మహిళ

కరెంటూ ఇక ప్రీపెయిడ్!

- ముందు డబ్బులు చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా
- త్వరలో అంతటా మిషన్ల ఏర్పాటు యోచన
- మొండి బకాయిలకు చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టనున్న ప్రభుత్వం
- ఏడాది నుంచి కొనసాగుతున్న ప్రక్రియ

5 లో





కుర్మ దేవయ్య

విద్యుత్‌షాక్‌తో ఇద్దరు రైతుల దుర్మరణం

- పాపన్నపేటలో బోరు మోటారు మరమ్మతు చేస్తూ వృద్ధుడు
- హవేళీఘనపూర్‌లో బోరువద్ద మహిళ మృతి

3 లో

నడిరోడ్డుపై కూలిన భారీ వృక్షం

- కాయిదంపల్లి వద్ద జాతీయరహదారిపై 4 గంటల పాటు స్తంభించిన రవాణా
- ఐదు కిలో మీటర్ల పొడవునా నిలిచిపోయిన వాహనాలు
- ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు

4 లో



రోడ్డుపై వృక్షం కూలిపోవడంతో చెట్టు మధ్యలోనుంచి దాటుతున్న ప్రయాణికుడు (వృత్తంలో)

ఇంటర్వ్యూ



ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

• సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్

సంగారెడ్డి రూరల్ : ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే వారెంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

మండలంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

మండలంలో ఏ గ్రామంలో కూడా ప్రభుత్వ భూముల్లోని మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల ప్రకారం రెండు పర్యాయాలు పట్టుబడితే జరిమానా విధిస్తాం. వరుసగా మూడు సార్లు పట్టుబడితే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

ఇసుక ఫిల్లర్లు పూర్తిగా నిషేధించినా కొన్ని ప్రాంతాల్లో నడుస్తున్నాయి. మండలంలో ఇసుక ఫిల్టర్లు ఏవైనా నిర్వహిస్తున్నారా ?

ఇసుక ఫిల్టర్ల వ్యాపారం పూర్తిగా నిషేధించాం. సంగారెడ్డి మండలంలో ఎక్కడా నిర్వహించడం లేదు. ఒకవేళ నిర్వహిస్తున్నట్టు మా దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ?

నేను వచ్చిన తరువాత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటివరకు 200 మందికి చెక్కులు అందజేశాం. మరికొందరు లబ్ధిదారులకు చెక్కులు సిద్ధం చేశాం. వాటిని త్వరలో అందజేస్తాం.

మండలానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎన్ని మంజూరయ్యాయి. నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు ?

మండలంలో ఫసల్‌వాది, కులబ్‌గూర్, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, సంగారెడ్డి పట్టణంలో కలిపి మొత్తం 450 ఇళ్లు మంజూరయ్యాయి. మొదటి విడతలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామంలో 30 ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం. మిగతా వాటిని రెండో విడతలో త్వరలో ప్రారంభిస్తాం.



పాఠశాలకు ప్రయోగశాల

- ప్రభుత్వ బడులలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు
- రూ.10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం మంజూరు
- దరఖాస్తుకు ఆగస్టు 31 చివరి తేదీ

కోహెడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వరం కానుంది. ప్రభుత్వం కోరినట్లు పాఠశాలలో సౌకర్యాలు ఉంటే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నత పాఠశాలలు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను సంబంధిత శాఖ అధికారులు మూడు దశల్లో ఎంపికకు పరిశీలిస్తారు. సైన్సుపై మక్కువ, చదువుపై శ్రద్ధ, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని తపన ఏర్పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ ప్రయోగశాల ఉపయోగపడనుంది.

దరఖాస్తు విధానం

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీఐ.జీవోవీ.ఇన్. అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పథకం వివరాలను పూర్తిగా తెలిపేలా పేజీలో ఉంటుంది. కింది బాగంలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ఎరుపు రంగు అక్షరాలు ఉంటాయి. దాని మీద క్లిక్ చేస్తే దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. ఇందులో అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

ఎంపికైతే రూ.10లక్షల విలువైన ల్యాబ్

కేంద్ర ప్రభుత్వం కోరిన నిబంధనలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నట్లయితే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు అవుతుంది. 6-10వ తరగతి వరకు సైన్స్ అధ్యాయనానికి అవసరమైన ప్రయోగశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేయడానికి అవసరమైన పరికరాలు అందచేస్తుంది. సువిశాలమైన ప్రయోగశాల, పరికరాలు, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంటాయి. దీంతో విద్యార్థుల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్వతంత్రంగా ప్రయోగాలు చేసి ఎదుగుతారు.

ఎంపిక విధానం

ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం మొదటి దశలో పరిశీలిస్తుంది. ప్రభుత్వం కోరినట్లు వివరాలు, పాఠశాల సౌకర్యాలు సంతృప్తిగా ఉన్నాయో లేదో ప్రాథమికంగా పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో కేంద్రం నియమించిన ఒక పరిశీలన బృందం ప్రత్యేకంగా పాఠశాలను సందర్శిస్తుంది. అనంతరం 20 రోజుల తరువాత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నీటి ఆయోగ్ అధికారులు మరోసారి పాఠశాలను పరిశీలిస్తారు. అనంతరం మరో 20 రోజుల తరువాత పాఠశాల పథకానికి ఎంపికైన విషయాన్ని సమాచారం అందిస్తారు.

పథకంపై అవగాహన కల్పించ లేదు



కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయోగశాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మంరింత బలోపేతం అవుతాయి. అయితే పథకంపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు సైన్సు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించలేదు. ఈ పథకం ఉన్నట్లు కూడా కొన్ని పాఠశాలలకు తెలియదు. నెల క్రితం ఓ కర పత్రం పంపించారు తప్ప ఇంత మంచి పథకం అని విద్యాశాఖ అధికారులు మాకు వివరించేలేదు.

- ఈ.భాస్కర్‌రెడ్డి,
జీవశాస్త్రం ఉపాధ్యాయుడు,
జడ్పీహెచ్ఎస్ తంగళ్లపల్లి



దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగపర్వం

• ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య



సంగారెడ్డి రూరల్ : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ ప్రభుత్వాలు వచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. వందశాతం అర్హత ఉన్న వారికి సైతం పింఛన్లు అందించడంలో అధికారులు వివక్ష చూపుతున్నారు. సదరన్ క్యాంపులో దివ్యాంగులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్‌పాస్‌లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరిన సకాలంలో అందించడం లేదు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అర్హత కలిగిన విద్యావంతులకు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల్లో నియమించాలి. చదువు తక్కువగా ఉన్నవారికి ఉపాధి కల్పించేందుకు ఎలాంటి ష్యూరిటీలు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలను అందించి ఆదుకోవాలి. జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వాలు నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నాయి. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.



విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు

• సిద్ధాంతి మహేశ్వర శర్మ

భక్తి



సంగారెడ్డి రూరల్ : విఘ్నేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే విఘ్నాలను తొలగిస్తాడు. వినాయకుడి పూజలో ఉపయోగించే పత్రాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ 21 రకాల ఆకులు ఔషధగుణాలను కలిగి ఉన్నాయి. వీటిలో మాచీ పత్రి, గరిక, ఉత్తరేణి, గన్నేరు, దేవదారు, జాజి ఆకు, రావి, వాకుడాకు, మామిడి, జమ్మి, ఉమ్మెత్త, తులసి, విష్ణుకాంత, మరువం, దేవకాంచనం, తెల్లమద్ది, మాలేదు, రేగు, దానిమ్మ, వావిలి ఆకులు ఔషధగుణాలను కలిగి ఆరోగ్యంగా ఉంచుతాయి. గణనాథుడిని ప్రతిష్ఠించిన భక్తులు మండపాల వద్ద భజనలు, భక్తిగీతాలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించాలి. ఇతరుల మనోభావాలను కించపరిచేలా ఉంచకుండా పలు జాగ్రత్తలను పాటించి అందరితో ప్రేమానురాగాలను కలిగి ఉండాలి. వినాయక నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి అందరికి ఆదర్శంగా నిలవాలి. దేశంలో ఏ ఆలయాల్లో అయినా సరే శుభకార్యాల్లో ముందుగా ఏకదంతుడికే తొలి పూజలను నిర్వహిస్తారు. ఏ ముఖ్య కార్యం తలపెట్టినా మొదటగా విఘ్నేశ్వరుడిని పూజిస్తే విజయం సిద్ధిస్తుంది.

బ్రాహ్మణపల్లి రైల్వేస్టేషన్ బాగుపడేనా?

- శిథిలావస్థకు చేరిన స్టేషన్ భవనం, సిబ్బంది క్వార్టర్లు
- కనీస వసతులు లేక ప్రయాణికుల అవస్థలు
- కోత్వాల్ వెంకట్రాంరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటైన రైల్వే స్టేషన్ దుస్థితి ఇది


తూప్రాన్ సమీపంలోని బ్రాహ్మణపల్లి రైల్వేస్టేషన్

తూప్రాన్ రూరల్: తూప్రాన్ సమీపంలోని బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్‌కు ఘనమైన చరిత్ర ఉంది. బ్రిటీష్ పాలన కాలంలో కోత్వాల్ రాజబహదూర్ వెంకట్రాంరెడ్డి ఇక్కడున్న తన బంధువుల వద్దకు వచ్చివెళ్లేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించుకున్న రైల్వేస్టేషన్‌గా దీనికి పేరుంది. అలాంటి గొప్ప వ్యక్తి ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటైన ఈ రైల్వే స్టేషన్ కొన్నాళ్ల పాటు రైల్వే ఉద్యోగులు, ఇతర సౌకర్యాలతో వెలుగు వెలిగింది. గత 25 ఏళ్లుగా ఈ స్టేషన్ పరిస్థితి అధ్వానంగా మారింది. రైల్వే అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో స్టేషన్ భవనం, సిబ్బంది గదులు శిథిలావస్థకు చేరాయి. ప్రయాణికులకు తాగునీరు, కూర్చోవడానికి బెంచీలు కూడా సరిగ్గా లేవు. రైళ్ల సమయాలను తెలపడానికి ఎలాంటి సూచికలు లేవు. స్టేషన్ మాస్టర్, గ్యాంగుమెన్లు, ఇతర సిబ్బంది జాడే లేదు. వస్తువులను తూకం వేసే వేయింగ్ మిషన్‌ను తీసేశారు. సిబ్బందిని తొలగించి, కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ రైల్వేస్టేషన్‌ను కొనసాగిస్తున్నారు.

రాత్రిపూట అంధకారంలో పరిసరాలు

రైలు ఎక్కడానికి వచ్చేవారికి ఇక్కడ కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట లైట్లు వెలగక స్టేషన్ పరిసరాలు, ప్లాట్ ఫారాలు కారుచీకట్లో మగ్గుతున్నాయి. కోత్వాల్ వెంకట్రాంరెడ్డి వారసులు బ్రాహ్మణపల్లిలోను ఉన్నారు. ఈ గ్రామానికి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన క్రిష్ణారెడ్డి ఆయన మనువడేనని గ్రామస్థులు చెబుతుంటారు. క్రిష్ణారెడ్డి దంపతులు మృతిచెందాక ఆ కుటుంబ సభ్యులు ఆస్ట్రేలియాకు వెళ్లి స్థిరపడ్డారు. వెంకట్రాంరెడ్డి ఇక్కడి వాడే అయినా విదేశీ మహిళను పెళ్లి చేసుకోవడంతో అతని వంశస్థులు మొత్తం క్రమంగా విదేశాల నుంచే సత్సంబంధాలను పెంచుకున్నారు. దీనితో అతని వంశస్థులు ఎక్కువగా విదేశాల్లో స్థిరపడ్డారు. ఈ క్రమంలోనే వెంకట్రాంరెడ్డి మనుమడు క్రిష్ణారెడ్డి కుటుంబసభ్యులు కూడా ఆస్ట్రేలియాలో స్థిరపడగా ఇళ్లు, భూములు తదితర స్థిరాస్తులు మాత్రం బ్రాహ్మణపల్లిలోని రైల్వేస్టేషన్ వెనుక భాగంలో పదిలంగా ఉన్నాయి. క్రిష్ణారెడ్డి జీవించి ఉన్నంత వరకు రైల్వే స్టేషన్ అన్ని సౌకర్యాలతో కళకళలాడేది. ఆ తరువాత రైల్వే అధికారులు సింగిల్ స్టేషన్ పేరుతో ఇక్కడున్న వసతులను ఒక్కటొక్కటిగా తొలగించి ఈ స్టేషన్ నిర్వహణ బాధ్యతలను కాంట్రాక్ట్‌కు ఇచ్చారు. ఆ కాంట్రాక్టరు రైలు వచ్చినపుడు మాత్రమే స్టేషన్ తలుపులను తెరిచి టికెట్లు ఇచ్చి మూసివేసి వెళ్లిపోతాడేగాని ఇతర విషయాలేవీ పట్టించుకోడు. పైఅధికారులు ఇక్కడ స్టేషన్ మాస్టర్, ఇతర పోస్టులను తొలగించడంతో వారికోసం నిర్మించిన క్వార్టర్లు నిరుపయోగంగా మారాయి. స్టేషన్ భవనం పైకప్పు వర్షానికి ఉరుస్తోంది. ఏ రైలు ఎప్పుడొస్తుందనే సమాచారం చెప్పేవారు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తూప్రాన్ పట్టణానికి అత్యంత చేరువలో ఉన్న ఈ రైల్వేస్టేషన్ మనోహరాబాద్-మాసాయిపేట డబుల్‌లైన్ మధ్యన ఉంది. ఈ స్టేషన్ గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో బూత్ బంగ్లాగా తయారయింది.



పొదలతో మూసుకుపోయి, నిరుపయోగంగా మారిన రైల్వే క్వార్టర్లు
ప్లాట్ ఫామ్‌పై మొలిచిన పిచ్చి మొక్కలు

గడ్డితో మూసుకుపోయిన ప్లాట్‌ఫామ్‌లు, బెంచీలు

గతంలో తూప్రాన్ మండలంతో పాటు నర్సాపూర్, శివ్వంపేట, వెల్దుర్తి, దౌల్తాబాద్, వర్గల్ మండలాల ప్రజల ప్రయాణానికి, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఇక్కడి ప్లాట్‌ఫామ్‌ను విస్తరించినప్పటికీ నిర్వహణ, పర్యవేక్షణ లేక వాటిపై దట్టంగా గడ్డి, పొదలు పెరిగిపోయాయి. ప్రయాణీకులు కూర్చోడానికి ఏర్పాటుచేసిన బెంచీలు ఆ పొదలతో కప్పుకుపోయాయి. ప్లాట్‌ఫారాలు నేలకు ఆనుకొని ఉండడంతో ప్రయాణికులు రైలు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పడరానిపాట్లు పడుతున్నారు. ఆతృతలో నడుస్తున్న రైల్లోంచి కిందపడి చాలా మంది గాయపడ్డవారు, మృత్యువాత పడ్డవారు ఉన్నారు. ఈ స్టేషన్‌తోపాటు పరిసరాలు ఆత్మహత్యలకు అడ్డాగా మారాయి. ఈ మార్గంలోని మనోహరాబాద్ మండల పరిధిలోని పాలాట, కూచారం రైల్వేస్టేషన్లు సైతం అధ్వానంగా తయారయ్యాయి.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి చొరవ చూపాలి

ఇకనైనా రైల్వే ఉన్నతాధికారులు ఘనచరిత్ర కలిగిన బ్రాహ్మణపల్లి రైల్వేస్టేషన్ ఉనికిని కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. రైల్వేస్టేషన్‌ను తూప్రాన్ పట్టణానికి చేరువ చేసి వసతులను కల్పిస్తే ప్రయాణికుల రాకపోకలు పెరిగి, వ్యాపారపరంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి. పార్లమెంటు సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపించి బ్రాహ్మణపల్లి రైల్వేస్టేషన్ విస్తరణకు కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

- పాపన్నపేట మండలం మల్లంపేటలో రైతు దేవయ్య
- కాపాడే యత్నంలో మనుమరాలికి గాయాలు
- హవేలీఘనపూర్‌లో రైతు పోచమ్మ దుర్మరణం



రైతు కుర్మ దేవయ్య మృతదేహం, చేతులకు గాయాలైన మల్లమ్మ

పాపన్నపేట: సొంత పొలంలో బోరుమోటారును ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదావశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ వృద్ధ రైతు మరణించిన సంఘటన పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామంలో చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ సందీప్‌రెడ్డి, గ్రామస్థుల కథనం ప్రకారం.. మల్లంపేటకు చెందిన కుర్మ దేవయ్య(70) గ్రామానికి దగ్గరలో ఉన్న పొలానికి నీళ్లు పెట్టేందుకు సోమవారం ఉదయం 10గంటలకు మనుమరాలితో కలిసి వెళ్లాడు. అక్కడ బోరు మోటారుకు ఉన్న స్టార్టర్‌ను ఆన్ చేసే క్రమంలో ప్రమాదావశాత్తు దేవయ్యకు విద్యుత్ షాక్ తగిలింది. అది గమనించిన మనుమరాలు మల్లమ్మ ప్రాణాలకు తెగించి అతడిని కాపాడే ప్రయత్నం చేయగా చేతులకు గాయాలయ్యాయి. షాక్‌కు గురై దూరంగా పడ్డ మల్లమ్మ తేరుకొనేసరికే దేవయ్య ఒంటిపై కరెంటు తీగ అంటుకుని అక్కడికక్కడే మృతిచెందాడు. కళ్లెదుటే గురై తాత మరణించడంతో ఆమె పెద్దగా ఏడవడంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకున్నారు. దేవయ్యకు భార్య నాగమ్మ, దత్తపుత్రుడు అంజయ్య, పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదుచేసి, శవపంచనామా, పోస్టుమార్టం కోసం మెదక్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

హవేళిఘనపూర్‌లో మహిళా రైతు పోచమ్మ మృతి


పోచమ్మ(ఫైల్)

మెదక్ రూరల్: వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లిన మహిళా రైతు విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన సంఘటన సోమవారం హవేలీఘనపూర్‌లో జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం... హవేలీఘనపూర్‌కు చెందిన మూగ పోచమ్మ(40) వ్యవసాయ పనులు చేసేందుకు తన ఉదయం చేను వద్దకు వెళ్లింది. సాయంత్రం వరకు ఆమె తిరిగి రాకపోవటంతో భర్త పోచయ్య, కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా వ్యవసాయ బోరు వద్ద పోచమ్మ మృతదేహం కనిపించింది.

స్తంభం పైనుంచి జారిపడిన రైతు మృతి

చిన్నశంకరంపేట: విద్యుత్ స్తంభంపై నుంచి జారిపడి చికిత్స పొందుతూ రైతు మృతిచెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. మడూరు పంచాయతీ వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన పెద్దోళ్ల స్వామి(36) గత ఏడాది బోరుబావి మరమ్మతులో భాగంగా విద్యుత్ స్తంభాన్ని ఎక్కి జారిపడ్డాడు. తీవ్ర గాయాలతో నిమ్స్, సన్‌షైన్ ఆస్పత్రిలో చికిత్సపొందాడు. అయినా ఆరోగ్యం కుదుటపడక అస్వస్తతకు గురైన స్వామి సోమవారం మృతిచెందాడు. ఆయన భార్య ఇందిర ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ పోచన్న కేసు నమోదుచేసి, శవపంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్వామికి ఇద్దరు పిల్లలున్నారు.

గిరిజన శిశువు విక్రయం!

చేగుంట: శిశువును భర్త అమ్మినాడంటూ ఓ గిరిజన మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం చెట్ల తిమ్మాయిపల్లి పులిగుట్టకు చెందిన పద్మను వెల్దుర్తి మండలం రామాంతపూర్ తండాకు చెందిన బన్సితో వివాహం కాగా ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. మూడోసారి గర్భవతిగా ఉన్న సమయంలో విభేదాల కారణంగా వారు విడివిడిగా ఉంటున్నారు. 2017, మే 11న మూడో కాన్పులోనూ ఆడపిల్ల జన్మించడంతో పులిగుట్ట తండాకు వచ్చిన బన్సి ఆ పాపను హాస్పిటల్‌లో చూపిస్తానని అత్తతో కలిసి తీసుకెళ్లాడు. అయితే తిరిగి రాకపోవడంతో ఈ నెల 21న పీడీ జ్యోతిపద్మకు ఫిర్యాదు చేసింది. ఆమె ఆదేశాలతో సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా తమ పరిధిలో శిశువు అమ్మకం జరగనందున కేసు ఎలా నమోదు చేయాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. రెండు నెలల అనంతరం శిశువును అమ్మకం జరిపారని ఆలస్యంగా ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



ఫిర్యాదు చేయడానికి వచ్చిన పద్మ

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం!

మనోహరాబాద్ (తూప్రాన్): కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మనోహరాబాద్‌లో జరిగింది. గ్రామస్థులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా మనోహరాబాద్‌కు చెందిన కలాలి మహేందర్(40)కు భార్యతో కొద్దిరోజులుగా గొడవలున్నాయి. దీంతో మనస్థానానికి గురైన మహేందర్ సోమవారం ఒంటికి నిప్పంటించుకున్నాడు. 90 శాతానికి పైగా కాలిపోయిన అతడిని గ్రామస్థులు గాంధీ ఆస్పత్రికి తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు


చేగుంట: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తూ మెదక్ స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన కర్రె నరేష్, నాగరాజులకు ఒక రోజు జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్ఐ పేర్కొన్నారు.

'ఒకే రోజు 1.52 లక్షల మొక్కలను నాటించాం'

చేగుంట: హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలో ఒకే రోజు లక్షా 52 వేల మొక్కలను నాటించామని మండల ప్రత్యేకాధికారి, జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. చేగుంట, నార్సింగి మండలాల పరిధిలోని గ్రామాలను ఐదు యూనిట్లుగా విభజించి మొక్కలు నాటినట్లు ఆయన వెల్లడించారు. నార్సింగిలో 20 వేల మొక్కలను నాటగా, వళ్లూరులో 24 వేలు, అనంతసాగర్ లో 6 వేలు, కర్నాల్‌పల్లిలో 1000, చిన్నశివనూర్‌లో 1000, చేగుంటలో 2 వేలు, చిట్టోజిపల్లిలో 2 వేలు, బోనాలలో 1000, పొలంపల్లిలో 6 వేలు, వడియారంలో 5 వేలు, గోవిందాపూర్‌లో 15వేలు, కొండాపూర్‌లో 1000, మక్కరాజ్‌పేటలో 5 వేలు, పులిమామిడిలో 8 వేలు, కర్నాల్‌పల్లిలో 2 వేలు, రాంపూర్‌లో 5 వేలు, చెట్లతిమ్మాయిపల్లిలో 10 వేలు, పోతాన్‌పల్లిలో 2 వేలు, రెడ్డిపల్లిలో 4 వేలు, ఉప్పరిపల్లిలో 5 వేలు, పెద్దశివనూర్‌లో 1000, నర్సంపల్లిలో 6 వేలు, ఇబ్రహీంపూర్‌లో 6 వేలు, గొల్లపల్లిలో 8వేలు, ఉల్లితిమ్మాయిపల్లిలో 1000 చొప్పున మొక్కలను నాటించినట్లు మండల ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి వివరించారు. ఈ కారక్రమాల్లో ఉపాధిహామీ సిబ్బంది ఆదినారాయణ, ఫణీంద్ర, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజేశం, గౌతమి, ఇన్‌చార్జిలుగా వ్యవహరించగా ఎంపీడీవో అనిల్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొని మొక్కలు నాటినట్లు వెల్లడించారు.

మండపాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

• జిల్లా ఎస్పీ చందనాదీప్తి



వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

వెల్దుర్తి: జిల్లాలో 2,573 వినాయక విగ్రహ మండపాల వద్ద పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆమె వెల్దుర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వీజేఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 2016-17 సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 3 వేలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తూప్రాన్ సీఐ లింగేశ్వర్‌రావు, శివ్వంపేట ఎస్‌ఐ గంగారాజు, ఎంఈవో యాదగిరి పాల్గొన్నారు.

న్యాయం జరగకపోతే మళ్లీ ఫిర్యాదు చేయండి

మెదక్: బాధితులకు న్యాయం జరగకపోతే మరోమారు తనకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ చందనాదీప్తి సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన భర్తను తన నుంచి దూరంగా చేస్తున్న అత్తమామలపై చర్యలు తీసుకోవాలని చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన పులిసుజాత కోరారు. శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి బాల నర్సయ్య కుమారులు కుటుంబ కలహాలతో తనను, తన భార్యను మానసికంగా, శారీరకంగా బాధిస్తున్నారని ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. బాధితుల సమస్యల విన్న ఎస్పీ వాటిని పరిష్కరిస్తామన్నారు.

రైతులు శాసించే స్థాయికి ఎదగాలి

• ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి



నిజాంపేట మండలంలో గొర్రెలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట/పాపన్నపేట/టేక్మాల్/రామాయంపేట: రైతులందరూ సంఘటితమై శాసించే స్థాయికి ఎదగాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట మండలంలోని బస్వరాజ్‌పల్లి, తిప్పన్నగుల్ల, కల్వకుంట, నస్కల్ గ్రామాల్లోని గొల్ల కుర్మలకు ఆమె గొర్రె లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 75 వేల మంది రైతులకు రైతు కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఆమె గుండువాగును సందర్శించారు. స్థానిక నాయకులతో కలిసి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బాచారం పెద్దచెరువును సందర్శించారు. అంతకుముందు ఆమె రామాయం పేట మండల పరిధిలోని కోనాపూర్‌లోని గణేశ్ మండపంలో ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ విజ్జ విజయలక్ష్మి, ఆత్మ కమిటీ ఛైర్మన్ రమేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగానరేందర్, వైస్ ఛైర్మన్ అందె కొండల్‌రెడ్డి, తహసీల్దార్ ఆనంద్‌రావు, నిజాంపేట మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, స్వామిగౌడ్, సర్పంచులు భవాని వెంకట్‌గౌడ్, ప్రమీలాజలందర్, విజయ్, పాపన్నపేట ఎంపీపీ పవిత్రదుర్గయ్య, మెదక్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాగి అశోక్, బాచారం నార్సింగి సర్పంచులు వెంకట్‌రాములు, కిష్టయ్య, డీసీసీబీ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవీందర్, చీకోడ్ ఎంపీటీసీ రమణయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

• సెప్టెంబర్ 15 వరకు గడువు
• జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

వెల్దుర్తి: జిల్లాలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను వచ్చే నెల 15 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సోమవారం ఆమె పాల్గొన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొని అధికారులతో మాట్లాడారు. వెల్దుర్తి మండలం మరుగుదొడ్ల నిర్మాణంలో ఎందుకు వెనుకంజలో ఉందని ఎంపీడీవో క్రిష్ణన్‌ను అడిగి తెలుసుకున్నారు. వెల్దుర్తి, మాసాయిపేట, మెల్లూరు తదితర ప్రాంతాల్లో నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మార్చిలోనే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నా ఇంతవరకు పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు సెప్టెంబర్ 25 వరకు గడువు ఇచ్చిందని, కానీ 15 లోపే పూర్తి చేయాలని తెలిపారు.

విస్తరణ పనులను వేగవంతం చేయండి

వెల్దుర్తి మండలంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పనుల గురించి ఆర్‌అండ్‌బీ శాఖ అధికారి దేవేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. 2018 మార్చిలోపు పనులు పూర్తి చేయాల్సి ఉందని, ప్రస్తుతం వర్షాలు పడడం వల్ల పనులు చేయడం లేదని దేవేందర్ వివరించారు. కాగా వర్షాలు పడకముందే పనులు పూర్తి చేయాల్సిందని కలెక్టర్ అధికారులకు సూచించారు.



వెల్దుర్తి ప్రజావాణిలో మాట్లాడుతున్న కలెక్టర్

అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వెల్దుర్తి మండల కేంద్రంలో దేవతల చెరువు కాల్వల పానాది భూమిలో ఓ వ్యాపారి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాలాగౌడ్ కలెక్టర్ భారతి హోళికేరికి ఫిర్యాదు చేశారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన భూ కబ్జా కథనాన్ని కలెక్టర్‌కు చూపించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణానికి ఎలా అనుమతించారని కలెక్టర్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవతల చెరువు పానాది స్థలంలోనే ఏళ్ల తరబడి నుంచి దుకాణాలు నిర్మించాలని మాజీ ఎంపీపీ శంకర్‌గౌడ్, సర్పంచ్ మోహన్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక మరికొందరు తాము పట్టాలు పొందిన భూములు వివరాలు పహాణీలో రావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పాలశీతలీకరణ సంఘం అధ్యక్షుడు లోకా భూంరెడ్డి, ఎంపీపీ సునీత, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శంకర్‌గౌడ్, అనంత్‌రెడ్డి, కర్రె వెంకటేశం, రమేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, ఎంపీడీవో క్రిష్ణన్, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీపీ సునీతాప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీవోలను సవరించాలి

• కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించాలి
• వచ్చే నెల 19న రాష్ట్రవ్యాప్త సమ్మె
• సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్

మెదక్ రూరల్: కాలపరిమితి ముగిసిన జీవోలను వెంటనే సవరించి కనీస వేత నం రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన సీఐటీయూ జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సెప్టెంబర్ 19న నిర్వహించే రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాని పేర్కొన్నారు. షెడ్యూల్ పరిశ్రమలో అత్యధిక జీవోలు కాలపరిమితి దాటిపోయి ఏడెనిమిది సంవత్సరాలు గడిచిపోతున్నా కొత్త జీవోలు విడుదల చేయడంలో తీవ్ర జాప్యం సాగుతుందన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, వీడీఏ ప్రతి పాయింటుకు రూ.10.50 పైసలుగా నిర్ణయించాలని, షెడ్యూల్ పరిశ్రమల్లో సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్లపై సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు బాలమణి, రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేషం, నర్సమ్మ, సతీష్, ప్రసాద్, వెంకటరాంరెడ్డి, గురుమూర్తి, పుష్ప, ఏసు, బాలయ్య, సంజీవులు తదితరులు ఉన్నారు.

వానలే.. వానలు!

• మూడు రోజులుగా భారీ వర్షాలు
• అయినా పదిహేను మండలాల్లో లోటు వర్షపాతమే

మెదక్/ అల్లాదుర్గం : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెరువులు, కుంటల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. మరికొన్నాళ్లు ఇదే పరిస్థితులు కొనసాగితే రబీ సీజన్ గట్టెక్కినట్లేనని రైతన్నలు అభిప్రాయపడుతున్నారు. సోమవారం తెల్లవారుజామున అల్లాదుర్గం మండలంలో అత్యధికంగా 75.3 మి.మీ వర్షపాతం నమోదైంది. టేక్మాల్‌లో 47.8 మి.మీ వర్షం కురిసింది. అత్యల్పంగా వెల్దుర్తి మండలంలో 1.13 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా సరిహద్దులోని పోచారం ప్రాజక్టులోకి ఎగువన కామారెడ్డి జిల్లా నుంచి వరద నీరు ప్రవహించడంతో అలుగు పారుతోంది. జిల్లాలో ఏకైక మధ్యతరహా ప్రాజెక్టు ఘణపురం ఆనకట్ట వరద నీటితో నిండుకుండలా తలపిస్తోంది. రేగోడ్, రామాయంపేట, నిజాంపేట, మెదక్ మండలాల్లో సాధారణానికి మించి వర్షపాతం నమోదైంది. మిగిలిన 17 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతుంది. ఇదే స్థాయిలో వర్షాలు కురుస్తే పరిస్థితులు మెరుగవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో 14.5 సగటు వర్షపాతం నమోదు కావడం ఈ సీజన్‌లో ప్రథమం. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వరి, మొక్కజొన్న పంటలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వర్షాలకు ల్లాదుర్గం మండలంలోని కాయిదంపల్లి గ్రామం వద్ద గల 161వ జాతీయ రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో సోమవారం ఉదయం నాలుగు గంటల పాటు వాహన రాకపోకలు స్తంభించాయి. అలాగే మండలంలోని ఐబీ గిరిజన తండా సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ తీగలకు సంబంధించిన విద్యుత్ స్తంభం వొరిగింది. కాగా పెను ప్రమాదం తప్పింది.



అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామ సమీపంలోని కొచ్చెరువు నుంచి పారుతున్న అలుగు



ముప్పారంలోని పత్తి చేనులో చేరిన వర్షం నీరు



అల్లాదుర్గంలోని పటేల్‌చెరువులో చేరిన నీరు

అల్లాదుర్గం ఐబి గిరిజన తండా వద్ద ఒరిగిన విద్యుత్ స్తంభం



ఉమ్మడి జిల్లాలో 35 గురుకులాలు

- గురుకుల సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ ప్రశాంతి



తూప్రాన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రశాంతి

తూప్రాన్: ఉమ్మడి మెదక్ జిల్లాలో గురుకుల సంస్థ ఆధ్వర్యంలో 35 గురుకులాలు పనిచేస్తున్నట్లు ఆ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ ప్రశాంతి పేర్కొన్నారు. ఇందులో మూడు డిగ్రీ కళాశాలలు కాగా, 32 పాఠశాలున్నట్లు ఆమె చెప్పారు. సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్‌లోని బాలికల గురుకుల పాఠశాలను అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్ వాసుదేవచారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కొత్తగా 10 గురుకుల పాఠశాలలు వచ్చాయని, కొన్నింటికి భవనం ఇబ్బందులున్నాయన్నారు. మరో పదిరోజుల్లో ఆ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయన్నారు. తూప్రాన్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్, వర్గల్, కొండపాక గురుకుల పాఠశాలను పదిరోజుల్లో ఆ జిల్లాకు షిఫ్ట్ చేయనున్నట్లు ప్రశాంతి వివరించారు. మూడు గురుకుల్లో వర్గల్ గురుకుల పాఠశాలను గజ్వేల్‌లోనే ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. కాస్మోటిక్స్ చార్జీలు త్వరలోనే విచ్చేయనున్నట్లు ఆమె చెబుతూ, ప్రకృతి పేరుతో కేసీఆర్ కిట్స్ సరఫరా జరుగుతాయన్నారు. తూప్రాన్ బాలికల గురుకుల పాఠశాలను మార్పు చేయడంతో సమస్యలు తీరిపోతాయన్నారు. ఇందులో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాములు, ఎలుకలొస్తున్నాయి?

- రీజినల్ కోఆర్డినేటర్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు

తూప్రాన్ బాలికల గురుకుల పాఠశాలలోకి పాములొస్తున్నాయని, ఎలుకలు సంచరిస్తూ దుస్తులను కొరికేస్తున్నాయంటూ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు రీజనల్ కోఆర్డినేటర్ ప్రశాంతికి ఫిర్యాదు చేశారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆమె సమావేశమైనప్పుడు విద్యార్థుల సమస్యలను ఏకరవు పెట్టారు. గురుకుల పాఠశాలో వసతిలేక విద్యార్థులు రెండు ఇరుకు గదుల్లోనే ఒకరిపై ఒకరు పడుకుంటున్నారని తెలిపారు. వంటలు సరైన సమయంలో పెట్టడంలేదని, పిల్లలకు బాత్‌రూం సమస్యలు బాగా ఉన్నట్లు చెప్పారు. పేరెంట్స్ చెప్పిన సమస్యలను విన్న ప్రశాంతి విద్యార్థులను వచ్చేనెల 10నాటికి పుట్టకోటలోని హాస్టల్ భవనంలోకి మార్చేస్తామన్నారు. ఆలోపు కొండపాక, వర్గల్ బాలు ర గురుకుల పాఠశాలలు సిద్దిపేట జిల్లాకు మార్చుతున్నట్లు ఆమె చెప్పారు.

జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ, పీఎఫ్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం



కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

మెదక్ రూరల్: జిల్లా కేంద్రంలోనే ఈఎస్ఐ, పీఎఫ్, డీసీఎల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ.. 20 మండలాలతో నూతన జిల్లా కేంద్రంగా ఏర్పడిన మెదక్‌లో కార్మికులకు సంబంధించి ఏ ఒక్క కార్యాలయం కూడా ఏర్పాటు చేయలేదన్నారు. పీఎఫ్‌కోసం పటాన్‌చెరువు, సిద్దిపేట, ఈఎస్ఐ కోసం సనత్‌నగర్, రాంచంద్రాపురం, డీసీఎల్ కార్యాలయం కోసం సంగారెడ్డి, వెళ్లాల్సి వస్తోందన్నారు. మనోహరాబాద్, తూప్రాన్, చేగుంట, చిన్నశంకరంపేట, నర్సాపూర్ మండలాల్లోని పరిశ్రమల్లో సుమారు 25 వేల మంది కార్మికులు ఉన్నారన్నారు. బీడీ పరిశ్రమలో మరో 20 వేల మంది, ప్రభుత్వ, ప్రైవేట్, ఆసుపత్రులు, విద్య తదితర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారికి కార్యాలయాలు లేవని తెలిపారు. వేతనాల్లో నుంచి కట్ చేస్తున్న డబ్బులు ఖాతాల్లో జమ కావడంలేదని తెలిపారు. కార్మికుల కోసం కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ-పాస్ కుయ్యో.. మొర్రో!

- రేషన్ పంపిణీకి సాంకేతిక సమస్యలు
- నెట్‌వర్క్ సమస్యతో మొరాయిస్తున్న మెషీన్లు
- 28 రోజుల్లో 75 శాతమే పంపిణీ
- ఈ నెల 31 వరకు గడువు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- నిర్వాహకులకూ తప్పని అవస్థలు

ఆంధ్రజ్యోతి, మెదక్: రేషన్ పంపిణీలో అక్రమాలకు కళ్లెం వేసేందుకు ఈనెల నుంచి అందుబాటులోకి తెచ్చిన ఈ-పాస్ విధానంలో సరుకుల పంపిణీకి సాంకేతిక సమస్య అవరోధంగా మారుతోంది. సాధారణ సమయాల్లో ఇప్పటికే సరుకుల పంపిణీ పూర్తవుతుంది. నెల గడుస్తున్నా 75 శాతమే లబ్ధిదారులకు సరుకులు అందాయి. ఈనెల 31లోగా పంపిణీ పూర్తి చేయాల్సి ఉంది. సకాలంలో సరుకులందక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. జిల్లా అధికారులు కూడా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ గడువులోగా పంపిణీ లక్ష్యం చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

నెట్‌వర్క్ అందక అవస్థ

జిల్లాలో 520 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా రాయితీపై బియ్యం, చక్కెర, కిరోసిన్ తదితర సరుకుల్ని పంపిణీ చేస్తున్నారు. బోగస్ లబ్ధిదారులు, తూకంలో మోసాలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. సరుకుల పంపిణీలో చోటుచేసుకుంటున్న అక్రమాలను అరికట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానాన్ని అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. మొదటి విడతలో మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల్లో విజయవంతంగా అమలవుతోంది. రెండో విడతలో జిల్లాలో ఈ నెల నుంచి నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. గత నెల చివరి వారంలో రేషన్ డీలర్లకు రెవెన్యూ డివిజన్ల వారీగా ఈ-పాస్ మెషీన్ల వినియోగంపై శిక్షణనిచ్చారు.



ఈ-పాస్ యంత్రం

పరికరంతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలను అందజేశారు. ఈ-పాస్ మెషీన్ పనిచేయాలంటే అందులో సిమ్‌కు సిగ్నల్ అందాలి. ఏ మొబైల్ కంపెనీకి చెందిన సిమ్ పనిచేస్తుందో తనిఖీ చేసిన తర్వాతే వాటిని అందజేశారు. అయితే చాలా చోట్ల నెట్‌వర్క్ సమస్య తలెత్తడం పంపిణీకి ఇబ్బందికరంగా మారింది. జిల్లావ్యాప్తంగా ఈ యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాల బిగింపు పూర్తయినా సరుకుల పంపిణీ మాత్రం నత్తనడకన సాగుతోంది. కొన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సిగ్నల్ అందకపోవడంతో బస్టాండ్లు, ఎత్తైన భవనాలు ఎక్కి పంపిణీ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. సాధారణంగా ప్రతినెలా రెండో వారం కల్లా 90 శాతం మేర సరుకుల పంపిణీ పూర్తవుతుంది. కానీ ఈనెల ఇప్పటివరకు 75 శాతం మేర మాత్రమే సరుకులు లబ్ధిదారులకు చేరాయి. జిల్లాలో 2,07,643 ఆహారభద్రత, అన్నపూర్ణ, అంత్యోదయ కార్డులుండగా ఇందులో 1,55,000 కార్డుదారులకు సరుకులు అందజేశారు. పట్టణ ప్రాంతాల్లో పెద్దగా సమస్య లేకున్నా.. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. హవేళీఘణపూర్, మెదక్ మండలాల్లో 90 శాతం మేర రేషన్ పంపిణీ జరగ్గా.. చిలిపిచెడ్ మండలంలో కేవలం 50 శాతమే పూర్తయింది. మనోహరాబాద్, కౌడిపల్లి, చిలప్‌చెడ్, తూప్రాన్, చేగుంట మండలాల్లో సాంకేతిక సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నట్లు అధికారులు గుర్తించారు. సమస్య ఉత్పన్నమయిన చోట సరి చేసేందుకు జిల్లాలో ఆరుగురు టెక్నీషియన్లతో రెండు బృందాలను ఏర్పాటు చేశారు. వీరు ఆయా గ్రామాలకు వెళ్లి ఎప్పటికప్పుడు

జిల్లాలోని కార్డులు కార్డు పేరు	పంపిణీ సంఖ్య
ఆహారభద్రత కార్డులు	1,94,557
అంత్యోదయ కార్డులు	13,000
అన్నపూర్ణ	86
రేషన్ దుకాణాలు	520
ప్రతినెలా పంపిణీ బియ్యం	4,330 (మె.ట)
సరఫరా అవుతున్న చక్కెర	70 టన్నులు
సరుకులందిన కార్డుల సంఖ్య	1,55,000

బాగు చేస్తున్నారు. డీఎస్‌వో రేవతి సెలవు రోజుల్లోనూ అందుబాటులో ఉండి రేషన్ సరుకుల పంపిణీని పర్యవేక్షణ చేస్తున్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన విధానం అయినందున ప్రారంభంలో కొన్ని సమస్యలు రావడం సాధారణమే అని అధికారులు జవాబిస్తున్నారు. వాస్తవానికి ఈనెల 25లోగా పంపిణీ పూర్తి చేయాలి కానీ గడువును 31 వరకు పొడిగించారు. నిర్ణయించిన గడువులోగా సరుకులు తీసుకోకపోతే మిగిలిపోయినట్లే. వచ్చే నెలలో రెండు నెలల సరుకులు తీసుకోవాలంటే నిబంధనలను సడలించాల్సి ఉంటుంది. నిరుపేదలు, కూలి పనులు చేసుకునే వారంతా రేషన్ సరుకులపైనే ఆధారపడుతున్నారు. ప్రతి నెలా మాదిరిగా చౌక దుకాణాలకి వెళ్లిన వారు యంత్రాలు పనిచేయకపోవడంతో సరుకు లేకుండానే వెనుదిరుగుతున్నారు. పరికరం పనిచేసినా నెమ్మదిగా ఉండటంతో చాలా చోట్ల చౌక దుకాణాల నిర్వాహకులు అవస్థపడుతున్నారు. సమస్యకు త్వరగా పరిష్కారం చూపాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రోజూ తిరగాల్సి వస్తుంది

- విఠిబాయి, అల్లాదుర్గం ఐబీ తండా



బియ్యం కోసం రోజు రేషన్ దుకాణానికి వెళ్తున్నా. మిషన్ పనిచేస్తలేదని డీలర్ చెప్తున్నాడు. పని వదిలి పెట్టుకొని రోజూ తిరగాల్సి వస్తోంది. తొందరగా మిషన్లను బాగు చేసి సరుకులు అందేటట్లు చూడాలి.

కరెంటూ ఇక ప్రీపెయిడ్!

- ముందు డబ్బులు చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా
- త్వరలో అంతటా మిషన్ల ఏర్పాటు యోచన
- మొండి బకాయిలకు చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టనున్న ప్రభుత్వం
- ఏడాది నుంచి కొనసాగుతున్న ప్రక్రియ

మెదక్ రూరల్: విద్యుత్ శాఖలో ప్రీపెయిడ్ విధానం అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలోనే ప్రస్తుతం ఉన్న మీటర్లన్నీ ప్రీపెయిడ్ యంత్రాలుగా మారిపోనున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే వినియోగదారులు ముందే డబ్బు చెల్లించి విద్యుత్‌ను వినియోగించుకోవాలి. మొబైల్, టీవీ డిష్‌లకు నెలవారిగా ఎలా రీచార్జ్ చేసుకుంటున్నామో.. అదే విధానం విద్యుత్ శాఖలో వస్తోంది. ఏడాదినుంచి సాగుతున్న ఈ ప్రక్రియ త్వరలోనే ఓ కొలిక్కి వచ్చి ప్రీపెయిడ్ విధానంలో విద్యుత్ చెల్లింపులు జరిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యుత్ శాఖలో యేటా విద్యుత్ బకాయిలు పెరిగిపోతూనే ఉన్నాయి. నెల వచ్చిందంటే ఆ శాఖ సిబ్బంది పల్లెలు.. పట్టణాల్లో క్యాంప్‌లు నిర్వహించి బిల్లులు వసూలు చేయాల్సిన పరిస్థితి ఇప్పటికీ అలాగే ఉంది. బిల్లులు చెల్లించకుంటే విద్యుత్ నిలిపివేయడం, ఆ తర్వాత పునరుద్ధరించడం సాగుతూనే ఉంది. యేటా విద్యుత్ మొండి బకాయిలు రూ. కోట్లు పెండింగ్‌లోనే ఉన్నాయి. జిల్లాలో లక్షా 20 వేల మీటర్లున్నాయి. ప్రతీ నెల రూ. 8 కోట్లు విద్యుత్ బిల్లులను అధికారులు వసూలు చేస్తున్నారు. ప్రతీ నెల బిల్లుల చెల్లింపులు చేపట్టిన ఇంకా జిల్లాలో సుమారు రూ. 80 కోట్ల వరకు విద్యుత్ బకాయిలు ఉన్నాయి. వీటితో పాటు అక్రమ విద్యుత్ వినియోగానికి కూడా అధికంగానే ఉంది. ఇలాంటివి అరికట్టడానికి విద్యుత్ శాఖ సాంకేతిక విధానంలో మీటర్లను ఏర్పాటు చేస్తే మొండి బకాయిలతో పాటు ప్రతీ నెల బిల్లులు వందశాతం వస్తాయన్న ఆలోచనలో ఉంది.

డబ్బులుంటేనే విద్యుత్ సరఫరా

విద్యుత్ శాఖ వినియోగదారులకు అందజేసి మీటర్ల స్థానంలోనే ప్రీపెయిడ్ యంత్రాలను అమరుస్తారు. వినియోగదారుడు నెలకు ఎంత విద్యుత్ అవసరం ఉంటుందో యూనిట్ల ఆధారంగా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా అవసరమున్న దాన్ని బట్టి రీచార్జి చేసుకుంటే.. అందులో డబ్బులున్నంత వరకు విద్యుత్ సరఫరా కొనసాగుతుంది. డబ్బులయిపోయిన వెంటనే సరఫరా నిలిచిపోయింది. వెంటనే మళ్లీ డబ్బులు చెల్లించి రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల అక్రమ విద్యుత్ నివారించడంతో పాటు వినియోగదారుల్లో పొదుపు విధానం కూడా పెరిగిపోతుందన్నది విద్యుత్ శాఖ ఆలోచన. బిల్లుల కోసం సిబ్బంది కూడా క్యాంపులు, ఇంటింటికి తిరగాల్సిన అవసరం కూడా ఉండదు.

ఏడాదినుంచి కసరత్తు

ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల ఏర్పాటుపై యేడాదిగా ఆ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. గతంలోనే దక్షిణాఫ్రికాలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలన జరిపారు. అక్కడ ప్రీపెయిడ్ విధానంలో అందజేస్తున్న విద్యుత్‌ను పరిశీలించారు. మీటర్ల ఏర్పాటు, ఏ విధంగా విజయవంతమవుతుందన్న దానిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసినట్లు తెలిసింది. అదే విధానంలో పాటు ఏఏ జిల్లాలో ఎన్ని మీటర్లున్నాయో పూర్తి నివేదికలు తీసుకొని వాటికి అవసరమైన ప్రీపెయిడ్ మీటర్లను అంచల వారీగా ఏర్పాటు చేసే కసరత్తు జరుగుతుంది.

మొదట ప్రభుత్వ శాఖల్లోనే అమలు?

ప్రీపెయిడ్ మీటర్ల వినియోగం ప్రభుత్వ శాఖల్లోనే మొదట అమలు చేసే యోచనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలోనే మొండి బకాయిలలో అత్యదికంగా ప్రభుత్వ శాఖలయే ఉన్నాయి. జిల్లా అంతటా రూ.80 కోట్లు బకాయిలుంటే అందులో రూ. 56 కోట్లు గ్రామ పంచాయతీలు, మున్సిపల్, ప్రభుత్వ కార్యాలయాలకు చెందినవే అధికంగా ఉన్నాయి. కొన్నేళ్ల నుంచి బిల్లులు చెల్లించని శాఖలు కూడా ఉన్నాయి. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో బకాయిలు భారీగా పెరిగిపోతున్నాయి. దీనితో ఆ శాఖలకు ముందుగా ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీని వల్ల విద్యుత్ ఆదా కూడా పెరిగిపోతుంది.

నిర్ణయం తీసుకోలేదు

- మెదక్ ట్రాన్స్‌కో డీఈ, వెంకటరత్నం

ప్రీపెయిడ్ మీటర్ల కోసం ఏడాదినుంచి కసరత్తు జరుగుతుంది. రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకుంటే జిల్లాలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విధానం వల్ల వృథా విద్యుత్ అదుపుతో పాటు వినియోగదారులు కూడా పొదుపుగా విద్యుత్‌ను వాడే అవకాశం ఉంటుంది. అక్రమ విద్యుత్ వాడకం నిలిచిపోతుంది.



టేక్మాల్-జోగిపేట మధ్యలో తెగిపోయిన తాత్కాలిక రోడ్డు

భారీ వర్షానికి తెగిపోయిన తాత్కాలిక రోడ్డు

టేక్మాల్: జోగిపేట-టేక్మాల్ తాత్కాలిక రహదారి అయిన దన్నారం-కుసంగి మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జివద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి తెగిపోయింది. ఆదివారంరాత్రి కురిసిన భారీవర్షానికి వరద నీరు వచ్చి రహదారి తెగిపోవడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో కుసంగి గ్రామం నుంచి దన్నారం మీదుగా వాహనాల రాకపోకలు కొనసాగాయి. సంబంధిత శాఖాధికారులు స్పందించి తెగిపోయిన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకల సౌకర్యాన్ని కల్పించాలని వాహనదారులు కోరారు.

సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవం

టేక్మాల్: మండలకేంద్రమైన టేక్మాల్‌లోని షిరిడీ సాయిబాబ ఆలయ 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం సాయిబాబ విగ్రహానికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, మహిళలచే సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం పల్లకీసేవ, దీపారాధన కార్యక్రమాలతోపాటు భజన కార్యక్రమాలను చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సురేష్‌గుప్త, సుధాకర్, నారాయణ, రవీందర్, పాపయ్య, దుర్గారెడ్డి, రాజు, వేణుగోపాల్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'నంద్యాల ఉప ఎన్నిక వైసీపీకి చెంపపెట్టు'



విలేకరులతో మాట్లాడుతున్న మండల టీడీపీ నాయకులు

టేక్మాల్: నంద్యాల ఉపఎన్నికల ఫలితాలు వైసీపీకి చెంపపెట్టులాంటిదని మండల టీడీపీ అధ్యక్షుడు ఆకులపల్లి పాపయ్య అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. 28వేల పైచిలుకు ఓట్లతో తెలుగుదేశం అభ్యర్థి గెలవడం టీడీపీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. వైసీపీపార్టీ అధినేత జగన్ మాట్లాడినతీరు నంద్యాల నియోజకవర్గ ప్రజలు సరైన రీతిలో సమాధానం చెప్పారని అన్నారు. అభివృద్ధి పనులను చూసే నంద్యాల నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఓట్లు వేశారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కుమ్మరి ఎల్లయ్య, మెరుగు రాములు, కేశిరెడ్డి, యాదయ్య, సత్తయ్యలు పాల్గొన్నారు.

'ఖాజాపూర్ తండాకు 'రేషన్‌షాపు' ఏర్పాటు చేయాలి'

చిన్నశంకరంపేట: ఖాజాపూర్ గిరిజన తండాకు ప్రత్యేక రేషన్‌షాపు ఏర్పాటుచేయాలని తండావాసులు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రజావాణిలో మూడు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వర్షాభావ పరిస్థితుల మూలంగా వినతులు తక్కువగా వచ్చాయని ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల, ఎంపీపీ కృపావతి, ఈవోపీఆర్డీ కోటిలింగం, ఏపీఎం వెంకటస్వామి, ఏపీవో ఈశ్వరమ్మ, ఏఈలు నిఖిల, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఖాజాపూర్ తండావాసి

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

● మెదక్ ఆర్డీవో నగేష్

టేక్మాల్: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఆర్డీవో నగేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన టేక్మాల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించుకునేందుకోసం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ కోసం మూడు దరఖాస్తులురాగా గుండువాగు మరమ్మతులు చేపట్టాలని దరఖాస్తు వచ్చిందని ఆయన తెలిపారు.

చీరల పంపిణీకి శ్రీకారం

18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆర్డీవో నగేష్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు. చీరల పంపిణీకి గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌వో, గ్రామైక్యసంఘం సభ్యులు, రేషన్ డీలర్లు ఉంటారని, వారి ఆధ్వర్యంలోనే ఎంపిక జరుగుతుందన్నారు. బతుకమ్మ పండుగకు ముందే చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విష్ణుకుమార్, మల్లిప్రదీప్, నర్సింలు, సుధాకర్, నాగరాజు, సంధ్యారాణి, సక్కుబాయి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెదక్‌లో

మెదక్ అర్బన్: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో దోహదపడుతుందని ప్రత్యేకాధికారి పరశురాం తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ యాదగిరితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రెబల్‌సన్, శ్రీహరిగౌడ్, పాల్, సీఆర్పీ పూర్ణేశ్వర్, ఉప తహసీల్దార్ అల్లం మహేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న మెదక్ ఆర్డీవో నగేష్

వర్షాలకు కూలిన ప్రభుత్వాసుపత్రి ప్రహరీ



కూలిన ప్రహరీ

రామాయంపేట: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రహరీ కొంతవరకు కూలిపోయింది. రక్షణ కోసం నిర్మించిన ఇది కూలడంతో పశువులు చొరబడ్తున్నాయి. పెద్దవాటి ప్రహరీ గోడ చివరిభాగం పడిపోగా.. ఇంతవరకు సంబంధిత అధికారులు దృష్టిపెట్టలేదు. ఇకనైనా దీనికి మరమ్మతులు చేపట్టాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

'క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి'



యువతకు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న మ్యాడం బాలకృష్ణ

మెదక్ అర్బన్: క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలని ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ మ్యాడం బాలకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన యూత్‌కు సోమవారం క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు పీఈటీలు, పీడీలు క్రీడాకారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్‌సభ్యులు రాంచందర్ రావు, సందీప్, మహేష్, మనోజ్, వికాస్, చందు, అభిలాష్, ఉదయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

అల్లాదుర్గం : సీపీఎస్ విధానాన్ని రద్దుచేస్తూ పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని సెప్టెంబర్1న తలపెట్టిన సాముహిక సెలవులను సాధారణ సెలవుగా మార్చాలని కోరుతూ అల్లాదుర్గం మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక ఎంపీడీవో విద్యాసాగర్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నారాయణ, రాకేష్, సత్యనారాయణ, మంత్రేకర్, వీరబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

'మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే పెన్షన్ నిలిపివేయండి'

చిన్నశంకరంపేట: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోనివారికి రేషన్, పెన్షన్ నిలిపివేయాలని ఎంపీపీ కృపావతి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో వ్యక్తిగత మరుగుదొడ్లు, హరితహారంపై వీఆర్‌వోలకు, గ్రామ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 3,500 మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉండగా నేటికి 1,711 పూర్తయినట్లు తెలిపారు. మరో 600 నిర్మాణ దశలో ఉన్నాయని, మరో 1100లకు పైగా మరు గుదొడ్లను నిర్మించుకోవాల్సి ఉందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి రేషన్, పెన్షన్ తాత్కాలికంగా నిలిపివేసి నిర్మాణ అనంతరం అందించాలన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేకా ధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల, ఏపీఎం వెంకటస్వామి, ఏపీవో ఈశ్వరమ్మ, ఈవోపీఆర్డీ కోటిలింగం, ఆయా శాఖల అధికారులు, వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృపావతి

మురుగుకాలువ నిర్మాణం ఇంకెన్నాళ్లు?

రామాయంపేట: పట్టణంలోని సిద్దిపేట రహదారిలో మురుగు కాలువ నిర్మాణం ముందుకు సాగడంలేదు. గతేడాది ఈ పనులు చేపట్టాలని నిర్ణయించినా.. ముందుకు సాగలేదు. దీనివల్ల కాలనీవాసుల తిప్పలు చెప్పనలవి కావు. ప్రజలకు తీవ్ర సమస్యను తెచ్చిపెడ్తున్నా ఈ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. కూలిపోయిన దీని మరమ్మతులు లేక ప్రస్తుతం దోమలు, ఈగలు పెచ్చు మీరి అవస్థల పాలుచేస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాదు పందులు తిష్ట వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతోందన్నారు.



ఇబ్బందిగా మారిన మురుగుకాలువ



డీఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న వినోద్‌కుమార్

షీ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలి

• డీఆర్‌వోకు టీజీవీపీ నేతల వినతి

మెదక్ అర్బన్: జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో షీ టాయిలెట్స్ లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ సోమవారం డీఆర్‌వో రామానుజచార్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ర్యాలీ

• డీఆర్‌వోకు వినతి



డీఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ నేతలు

మెదక్ అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌చేస్తూ ఉపాధ్యాయ సంఘాల సంయక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంనుంచి ప్రారంభమైన ర్యాలీ రాందాస్ చౌరస్తానుంచి బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ప్రణీద్‌కుమార్, మధుసూదన్, సత్యనారాయణ, శ్రీరాములు మాట్లాడారు. అనంతరం డీఆర్‌వో రామానుజచార్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు మల్లారెడ్డి, రాజ్‌గోపాల్, విజయ్‌నిర్మల, రాము, సాయిలు, కిష్టయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో



ర్యాలీని నిర్వహిస్తున్న ఉపాధ్యాయ నేతలు

మెదక్ రూరల్: సీపీఎస్ రద్దుకు ఉపాధ్యాయులు సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జాక్టో పిలుపు మేరకు సోమవారం ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీఆర్‌వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యాచరణ సమతి నాయకులు పాల్గొన్నారు.

'భూముల సమస్యల పరిష్కారానికే భూ సర్వే'

మెదక్ అర్బన్: భూ రికార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు భూముల సర్వేను చేపడుతున్నట్లు మెదక్ ఆర్డీవో మెంచు నగేష్ పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌లోని తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాలపై చేపట్టే సర్వే గురించి వివరించారు. కల్యాణలక్ష్మి పథకం కింద ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్, హవేళీ ఘణపూర్ తహసీల్దార్లు యాదగిరి, సత్యనారాయణ, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల పునరుద్ధరణ

• నూతన ఆలయాల నిర్మాణం

• రామాయంపేటలో పెరిగిన ఆధ్యాత్మికత

రామాయంపేట: పట్టణంలో ఆధ్యాత్మికత పెరిగింది. కొన్నాళ్లుగా కొత్త ఆలయాలకు తోడు, పాతవీ జీవం పోసుకుంటున్నాయి. వందేళ్ల నాటి ఆలయాలు కూల్చి కొత్తగా నిర్మించే పనిలో పడ్డారు. ఐదేళ్లలో మూడు కొత్త ఆలయాలు నిర్మాణాలకు నోచక.. మరో మూడింటిని పునరుద్ధరణ చేపట్టారు. మొదట గౌడ సంఘం సుమారు రూ. 40లక్షలు వెచ్చించి మల్లన్న గుట్ట సమీపాన రేణుక ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. అనంతరం, కామారెడ్డి బైపాస్ విశాల వాతావరణంలో అయ్యప్ప ఆలయాన్నీ ఎన్నో కష్టాలకోర్చి ప్రస్తుత మండల ఉపాధ్యక్షుడు పల్లె జితేందర్‌గౌడ్ దాదాపు కోటి రూపాయల ఖర్చుతో చక్కగా నిర్మించారు. అలాగే మూడువారాల కిందట రూ. పాతిక లక్షలు వెచ్చించి గాంధీ విగ్రహ సమీపాన కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని కట్టారు.



పునరుద్ధరణకు నోచిన భక్త మార్కండేయాలయం

కాగా పక్షంరోజుల కిందట పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పురాతన ఆలయాన్ని కూల్చి రూ. 30లక్షల వ్యయంతో పట్టణ నడిబొడ్డున భక్తమార్కండేయ ఆలయాన్ని భక్తులకు అనువైనదిగా తీర్చిదిద్దగా.. పాండచెర్వు కట్టపై దత్తాత్రేయ ఆలయం, నగరేశుని గుడి, పాత మేన్‌రోడ్డు ఆనుకుని వేంకటేశ్వర ఆలయ నిర్మాణాలూ పునరుద్ధరణకు నోచాయి. ఇలా ఐదేళ్ల కాలంలో ఆరుఆలయాలు కొత్తవి, పాతవి ఏర్పాటవటంతో భక్తులు ఆధ్యాత్మికతలో మునిగారు. వివిధ సంఘాలు, పలువురు వ్యక్తులు ముందుకు వచ్చి విరాళాల సేకరణతో ఎన్నో ఇబ్బందులు తట్టుకుని వీటి నిర్మాణంపై దృష్టిపెట్టారు. కాగా పట్టణ వ్యాపార సంస్థల వారు, మరెందరో దాతలు ముందుకు రావడంతో ఆలయాలు ఏర్పాటుకు నోచాయి.

'క్రమశిక్షణ ఆడపిల్లలకే కాదు.. మగ పిల్లలకూ నేర్పాలి'

మెదక్ అర్బన్: మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల పెంపకంలో పెద్దలు చూపుతున్న వ్యత్యాసం అన్న అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహం మాట్లాడుతూ క్రమశిక్షణ కేవలం ఆడపిల్లలకే పరిమితం చేయకుండా మగపిల్లలకు కూడా నేర్పాలన్నారు. న్యాయనిర్ణేతలుగా సూర్యకుమారి, శైలజ, స్వాతి వ్యవహరించగా, మహిళా సాధికారిత విభాగం కోఆర్డినేటర్ మృదుల పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్నప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ నరసింహం

'కల్తీని అరికట్టేందుకు ఈత వనాలు'

మెదక్ రూరల్: కల్తీ కల్లును అరికట్టి స్వచంమైన కల్లును అందించేందుకు భారీఎత్తున ఈత మొక్కలను నాటుతున్నట్లు ఎక్సైజ్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్,ఖాజిపల్లి గ్రామాల్లో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో భాగంగా అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున ఈతమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, ఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ మహేష్, కిషన్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

'పదో పీఆర్‌సీ విధానంలో వేతనాలు చెల్లించాలి'



ధర్నా నిర్వహిస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు

మెదక్ రూరల్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదో పీఆర్‌సీ విధానంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ఆందోళనలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ నాయకులు పద్మారావు, శ్రీనివాస్‌రావు, నర్సమ్మలతో పాటు కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్తీని అరికట్టేందుకు ఈత వనాలు

• మెదక్ ఎక్సైజ్ సీఐ గోపాల్



మొక్కను నాటుతున్న ఎక్సైజ్ అధికారులు

మెదక్ రూరల్: కల్తీ కల్లును అరికట్టి స్వచ్ఛమైన కల్లును అందించేందుకు భారీఎత్తున ఈత మొక్కలు నాటుతున్నట్లు ఎక్సైజ్‌సీఐ గోపాల్ పేర్కొన్నారు. సోమవారం మెదక్‌మండల పరిధిలోని మక్తభూపతిపూర్, ఖాజిపల్లి గ్రామాల్లో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన హరిత హారంలో భాగంగా అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున ఈత మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, ఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ మహేష్, కిషన్, ఆయాగ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

విఘ్నరాజుకు ఘనంగా పూజలు



పూజలను నిర్వహిస్తున్న భక్తులు

మెదక్ అర్బన్: విఘ్నరాజకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మెదక్ పట్టణంలోని అజంపూర్‌లో ప్రతిష్ఠించిన వాసవీ గణనాథునికి భక్తులు 21 రకాల ప్రసాదాలతో పూజలు నిర్వహించారు. తహశీల్దార్ యాదగిరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివిధ గణేష్ మండపాల వద్ద భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

పెద్దశంకరంపేటలో



పూజలను నిర్వహిస్తున్న జంగం శ్రీనివాస్

పెద్దశంకరం పేట: పెద్దశంకరంపేటతో పాటు ఆయాగ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాలలో బుడాలగల్లి ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో గణేష్‌మండపం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు ఆకట్టుకుంటున్నాడు. సర్పంచ్ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ సుభాష్‌గౌడ్, ఈవో నవీన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మట్టి వినాయకుడికి ఆదరణ



బీసీ కాలనీలో మట్టి వినాయకుడు

రామాయం పేట: రామాయంపేటలోని బీసీ కాలనీలో శ్రీరామ్‌సేన మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు.

రేషన్ బియ్యం గడువు ఈ నెల 30 వరకు పొడిగింపు

నిజాంపేట: రేషన్ బియ్యానికి ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు నిజాంపేట మండల తహసీల్దార్ ఆనంద్‌రావు తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామాలకు రేషన్ సరుకులు ఆలస్యంగా అందడం వల్ల తేదీని పొడిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. బయోమెట్రిక్ రాని లబ్ధిదారులు స్థానిక వీఆర్‌వోలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

పెద్దశంకరంపేటలో 13.4 మి.మీ. వర్షం

పెద్దశంకరం పేట : పెద్దశంకరంపేటలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు 13.4 మి.మీ. వర్షం కురిసిందని తహసీల్దార్ అధికారులు తెలిపారు. అంతర్గత రహదారులు చిత్తడిగా మారడంతో పాటు జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలలో నీరు నిలిచి ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

'బాండ్లను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు'

• ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయవాదులు

నర్సాపూర్: నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ద్వారా బాండ్లను విక్రయించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా స్టాంప్ వెండర్ ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నారని నర్సాపూర్‌కు చెందిన పలువురు న్యాయవాదులు ఆరోపించారు. సోమవారం సీనియర్ న్యాయవాది జాఫర్, న్యాయవాదులు ఆనంద్, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు ఉపయోగపడే 20రూపాయల బాండ్లను అధికారులు పూర్తిగా బ్లాక్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా రూ.50, 100 బాండ్లను కూడా కార్యాలయంలో కాకుండా స్థానికంగా ఓ స్టాంప్‌వెండర్ ద్వారా అధిక ధరకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని, ఈ విషయమై రిజిస్ట్రార్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

'ప్రతి ఒక్కరూ టీకాలు వేసుకోవాలి'

చిలప్‌చెడ్: మండల పరిధిలోని జగ్గంపేట్, గంగారం, అజ్జమర్రి గ్రామాలలో తట్టు, రుబెల్లా టీకాలు వేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ మార్తా తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. జగ్గంపేట్‌లో 375 మంది, అజ్జమర్రిలో 215 మంది, గంగారంలో 170 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు ఆమె తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు అనంతరామాగౌడ్, నగేశ్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, నరేశ్, డాక్టర్ దయానంద్, ఏఎన్ఎంలు సారమ్మ, పద్మావతి, శ్రీలత, పద్మ, పెంటమ్మ, మాధురి పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

కౌడిపల్లి: కౌడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. సోమవారం కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శోభన ఆధ్వర్యంలో రుబెల్లా టీకాలు వేశారు. శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభన మాట్లాడుతూ 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు బాలబాలికలకు భవిష్యత్తులో తట్టు రాకుండా ఉండేందుకు రుబెల్లా టీకాలు దోహదం చేస్తాయన్నారు. ఏఎన్ఎం డీలాయమ్మ, చెన్నమ్మ, నరేందర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

లక్ష్యానికి మించి ఈత మొక్కల పెంపకం

నర్సాపూర్: నర్సాపూర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో లక్ష్యానికి మించి ఈత మొక్కలు ఆయా గ్రామాలలో పెట్టినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని నర్సాపూర్, శివ్వంపేట, మనోరాబాద్, కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల్లో లక్ష మొక్కలు పెట్టాలని ఉన్నతధికారులు లక్ష్యం నిర్దేశించగా ఇప్పటి వరకు 1.30వేల మొక్కలు పెట్టినట్లు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్

శివ్వంపేట: మండల పరిధిలోని సికింద్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ విద్యార్థులు సర్పంచ్ సురేందర్‌రెడ్డికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



వినాయకుడికి పూజలు చేస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఫార్మా కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన గణేష్‌ని సోమవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించి అందులో గణేష్ విగ్రహాన్ని స్థానిక చెరువు వరకు ఊరేగింపుతో నృత్యాలు చేస్తూ విద్యార్థులు తరలించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, వైపర్ ప్రిన్సిపాల్ రమేశ్, హెచ్‌వోడీలు రాజేంద్రప్రసాద్, వనిత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

• అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

• జాయింట్ కలెక్టర్ సురేశ్‌బాబు



కొల్చారం ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ సురేశ్‌బాబు

కొల్చారం: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ సురేశ్‌బాబు తెలిపారు. సోమవారం కొల్చారంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజావాణిలో లింగయ్య తనకు ఆసరా పెన్షన్ అందించాలని వినతి పత్రం అందజేశారు. కొల్చారంలో శిథిలావస్థకు చేరిన చావిడిని కూల్చివేసి నూతనంగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అంతకుముందు మండల వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించి అందులో ఉన్న సమస్యలను వ్యవసాయ అధికారి నుస్రత్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఉన్న జింక్ బస్తాల స్టాక్ ఎందుకు వేశారన్న దానిపై ఆమెను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జూనియర్ కళాశాల రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల స్థాయి ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై వారినుద్దేశించి మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎక్కువ మొత్తంలో మొక్కలను పెంచాలని ఆయన తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి ఎటువంటి సమస్య రాకుండా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని తెలిపారు. మండలంలో ఉన్న మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో వామన్‌రావు, ఎంఈవో నీలకంఠం, ఆర్ఐ రాము, పంచాయతీ కార్యదర్శులు నగేశ్, ప్రవీణ్, హరిబాబుతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో

నర్సాపూర్: గత ఎండాకాలంలో గ్రామస్థుల దాహార్తి తీర్చడానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చెప్పడంతో మూడు నెలల పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తే ఆ డబ్బులు ఇప్పటికీ ఇవ్వడం లేదంటూ రుస్తుంపేట గ్రామానికి చెందిన వీరేశం ప్రజావాణిలో అధికారులతో మొరపెట్టుకున్నాడు. సోమవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కేవలం రెండు మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. రుస్తుంపేటకు చెందిన వీరేశం ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆంధ్రజ్యోతితో తన గోడు వెల్లబుచ్చాడు. ప్రభుత్వం నుంచి తనకు 1.50లక్షల రూపాయలు రావాలని చెప్పాడు. ప్రజావాణిలోనైనా న్యాయం జరుగుతుందన్న ఆశతో వినతిపత్రం ఇచ్చినట్లు వీరేశం పేర్కొన్నారు.

శివ్వంపేటలో

శివ్వంపేట: శివ్వంపేటలో ప్రజావాణి కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. శివ్వంపేట బిక్యాతండాకు చెందిన గోప్యా వేసవి కాలంలో వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేసినా దానికి అద్దె చెల్లించలేదని ఫిర్యాదు చేశాడు. సికింద్లాపూర్‌కు చెందిన దొంతిరెడ్డి, సుభాష్‌రెడ్డి సికింద్లాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 159ఊలో 11ఎకరాల29గుంటల పట్టా భూమిని రెవెన్యూ రికార్డులో నుంచి తొలగించారని, తిరిగి సరిచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. సికింద్లాపూర్ చెరువులో మూడు బోరుబావుల నుంచి కొందరు వ్యవసాయంకు అక్రమంగా నీరు వాడుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దొంతికి చెందిన అగ్రారం అనసూయ దొంతి గ్రామ శివారులో సర్వే నెంబరు 618, 517లలో మొత్తం 56గుంటలు భర్త చనిపోయినందున వారసులకు పౌతి పట్టా మార్పు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కౌసల్యాదేవి, తహసీల్దార్ యునూస్, సూపరిండెంట్ పాండురంగం, ఎంఈవో బుచ్యానాయక్, ఈవోపీఆర్‌డీ అశోక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నవ్య, వ్యవసాయ అధికారి మాలతి, ఐకేపీ ఏపీవో అనంతయ్య ఉన్నారు.

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సాదత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్కూల్, చండూర్‌ల నుంచి మూడు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కొరకు దరఖాస్తు రాగా, సోమక్కపేట్ నుంచి పట్టా పాస్ పుస్తకంలో పేరు రావడం లేదని దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నగేశ్, వీఆర్‌వోలు సంజీవులు, ఎల్లయ్య, ఉస్మాన్‌ఆలీ, సిబ్బంది రమేశ్, అరుణ్ పాల్గొన్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజావాణికి స్పందన కరువైంది. సోమవారం కౌడిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి మండలం నుంచి ఏ ఒక్క గ్రామం నుంచి దరఖాస్తు అందలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రెవెన్యూ, అటవీ, ఉపాధిహామి, ఇందిరాక్రాంతి, మండల అభివృద్ధి అధికారులు ప్రజల నుంచి దరఖాస్తుల కోసం ఎదురు చూశారు. అయినప్పటికీ ఏ గ్రామం నుంచి వినతులు అధికారులకు అందలేదు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదని పలువురు బాధితులు నిరాశకు గురవుతున్నారు.

నెట్ సిగ్నల్స్ లేకపోవడంతో

రేషన్ సరుకుల సరఫరాకు ఇబ్బందులు

నర్సాపూర్‌రూరల్: నెట్ సిగ్నల్స్ లేకపోవడంతో రేషన్ సరుకులు పంపిణీ చేయలేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ మండలంలోని 35 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మండలంలో మొత్తం 13,824 రేషన్‌కార్డులు ఉన్నాయి. అందులో అన్నపూర్ణ కార్డు ఒకటి, అంత్యోదయకార్డు 768 ఉన్నాయి. ప్రతినెలా రేషన్ దుకాణాల ద్వారా 2922 క్వింటాళ్ల బియ్యం, 7క్వింటాళ్ల68కిలోల చక్కెర, 14,511 లీటర్ల కిరోసిన్‌ను లబ్ధిదారులకు సరఫరా చేస్తున్నారు. అయితే రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ మిషన్లను ప్రవేశపెట్టింది. ఈనెల నుంచి నర్సాపూర్ మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో ఈ-పాస్ మిషన్ల ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. డీలర్లకు ఈ-పాస్ మిషన్‌పై శిక్షణ ఇచ్చి ఈ-పాస్



రేషన్ సరుకుల కోసం నిల్చున్న లబ్ధిదారులు

మిషన్‌తో పాటు ఎలక్ట్రానిక్ తూకం మిషన్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. అయితే గ్రామాలలో ఈ-పాస్ మిషన్లతో ఆగస్టు మాసంకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నారు.

అయితే మండలంలోని ఖాజీపేట, తుజా ల్‌పూర్,రాంచంద్రాపూర్, మూసాపేట, బ్రాహ్మణపల్లి, రుస్తుంపేట, నాగులపల్లి, మాడాపూర్, అహ్మద్‌నగర్, ఆవంచ గ్రామాలలో ఈ-పాస్ మిషన్లకు అమర్చిన నెట్ సిగ్నల్ రాకపోవడంతో రేషన్ సరుకులను పంపిణీ చేయలేకపోతున్నారు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు రోజులుగా ఈ-పాస్ మిషన్లు పని చేయకపోవడంతో లబ్ధిదారులు ప్రతిరోజు రేషన్ దుకాణానికి వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారు. కొన్ని గ్రామాలలో డీలర్లు సొంతగా వైఫై ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నారు. దీంతో అదనపు భారం పడుతుందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాంకేతిక సమస్యలు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలి

- భారీ బ్లాస్టింగ్‌లతో ఇబ్బందులు
- ప్రజావాణిలో గ్రామస్థుల ఫిర్యాదు

తూప్రాన్: తూప్రాన్ మండలం ఘనపూర్‌లో కంకర మిషన్లు భారీ బ్లాస్టింగ్‌లకు పాల్పడుతున్న కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలని ఘనపూర్ గ్రామస్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం తూప్రాన్‌లో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఇందులో నాలుగు దరఖాస్తులు రాగా, ఘనపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా భారీ బ్లాస్టింగ్‌లు చేపడుతున్నట్లు కంకర మిషన్లపై చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. అలాగే ఘనపూర్‌లో భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డుపై గుంతలు పడి బురదమయంగా తయారైనట్లు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ అనుమతిలేకుండా డాంబర్ ప్లాంటు అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఆ కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. తూప్రాన్‌కు చెందిన ఎలాగౌని వీరాగౌడ్ సర్వేనంబర్ 662/2లో పట్టా మార్పిడి చేయాలని దరఖాస్తు చేశారు. ఘనపూర్‌కు చెందిన బిట్ల పోచయ్య తన 7 గుంటల భూమి ఆన్‌లైన్ మీసేవ పహణిలో రావడంలేదంటూ దరఖాస్తు చేశాడు. ఇందులో డిప్యూటీ తహసీల్దారు అర్చన, ఈవోపీఆర్డీ రాఘవరావు పాల్గొన్నారు.



మనోహరాబాద్ ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



చేగుంట ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న మహిళలు

మనోహరాబాద్‌లో

మనోహరాబాద్: మనోహరాబాద్‌లో సోమవారం ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కోటాజీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. మనోహరాబాద్ ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని కూచారం తండాలో రైతు సమగ్ర సర్వే సందర్భంగా పూర్తిస్థాయిలో నమోదు చేసుకోలేదని తండావాసులు దరఖాస్తులు చేశారు. తమను నమోదు చేసుకోవాలని, విజ్ఞాపనలో కోరారు. మరోకరు పట్టామార్పిడి కోసం దరఖాస్తు చేశారు. ఇందులో తహసీల్దారు నజీబ్ అహ్మద్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చేగుంట, నార్సింగిలో

చేగుంట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి బాధితులు దరఖాస్తులు అందజేస్తున్నారు. మండల కేంద్రమైన చేగుంట, నార్సింగిలలో సోమవారం మండల ప్రత్యేకాధికారులు వెంకటిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజావాణిలు నిర్వహించారు. చేగుంటలో 9 దరఖాస్తులు రాగా డబుల్ బెడ్రూంల కోసం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. నార్సింగిలో డబుల్‌బెడ్రూంల కోసం, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. చేగుంట తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఈవోపీఆర్డీ ఉమాదేవి, నార్సింగి తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులు హక్కుల కోసం పోరాటం చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య



ప్రవీణ్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆర్. కృష్ణయ్య

తూప్రాన్: బీసీ విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం తూప్రాన్ డివిజన్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా బావని ప్రవీణ్‌యాదవ్‌ను నియమించారు. నియామక పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ అందుకు గ్రామ, మండల స్థాయిల్లో కమిటీలతో నిర్మాణం చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడిగా నియామకమైన బావని ప్రవీణ్‌యాదవ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం బలోపేతం చేసేందుకు శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి అరుణ్‌యాదవ్, మండల నాయకులు భానుయాదవ్, మహేశ్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

గీతాస్కూల్‌లో మీజిల్స్, రుబెల్లా టీకా



గీతాస్కూల్‌లో విద్యార్థులకు టీకా వేస్తున్న ఏఎన్‌ఎం

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలోని గీతాస్కూల్‌లో సోమవారం మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం చేపట్టారు. పీఎంవో వైద్యాధికారి డా. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. హెల్త్‌ఎడ్యుకేటర్ అనిత పర్యవేక్షణలో ఏఎన్‌ఎం నాగమణి, విజయలక్ష్మి, ఆశ వర్కర్లు టీకా కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలోని 2500 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. టీకాతో భవిష్యత్తులో విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధులు సోకవన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు బి. రాఘవేందర్‌గౌడ్, కే. నారాయణగుప్త, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఖాతాదారులతో కిక్కిరిసిన బ్యాంకులు

చేగుంట: వరుసగా మూడురోజుల పాటు సెలవుదినాలు రావడంతో బ్యాంకుల ముందు ఖాతాదారులు బారులుతీరి నిలబడ్డారు. మండలకేంద్రమైన చేగుంటలోని గ్రామీణ వికాస్‌బ్యాంక్‌తో పాటు ఆంధ్రాబ్యాంకు, స్టేట్‌బ్యాంక్‌ల ముందు వినియోగదారులు క్యూలైన్లలో నిలబడ్డారు. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం, 4వ శనివారం, ఆదివారం బ్యాంకులు మూసి ఉండడంతో కార్యకలాపాలు లేకపోవడంతో సోమవారం రోజు బ్యాంకుల ముందు ఖాతాదారులు భారీ సంఖ్యలో నిలబడ్డారు.

భూసర్వే రికార్డుల పరిశీలన

చేగుంట: రెవెన్యూ రికార్డుల్లో ఉన్న తప్పుఒప్పుల పరిశీలన కోసం సర్వే నిర్వహించారు. చేగుంటతో పాటు పెద్దశివనూర్, గొల్లపల్లి, వల్లభాపూర్ గ్రామాలలో తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయంలో ఉన్న రికార్డులకు, రైతుల వద్ద ఉన్న ఏవైనా తేడాలున్నాయా అని పరిశీలించారు. తప్పుఒప్పులను సరిదిద్ది కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఆన్‌లైన్ జాప్యం కారణంగా త్వరితగతిన సర్వే వివరాలు నమోదు చేయలేకపోతున్నామన్నారు. ఈపరిశీలనలో వీఆర్వోలు ఆగమయ్య, కిష్టయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధికల్పనకు అధికారుల కౌన్సెలింగ్

నార్సింగి(చేగుంట): మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామంలోని సరోజినీ నగర్ కాలనీ వాసులతో మహిళా సంక్షేమాధికారులు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు శిశుసంక్షేమశాఖ పీడీ జ్యోతిపద్మ జప్తిశివనూర్‌లోని సరోజిని నగర్‌లోని ప్రజలతో ముచ్చటించారు. సరోజిని నగర్ కాలనీలో నివాసముంటున్న 15 మంది మహిళలకు చుట్టుపక్కల ఉన్న ఫ్యాక్టరీలలో ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేస్తూ వారిలో అర్హులైన వారికి ఒంటరి మహిళల పింఛన్ ఇప్పించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఎస్ఎస్‌సీ, ఇంటర్ చదివిన వారికి జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తున్నట్లు, డిగ్రీ, పీజీ చేసిన యువకులకు మంచి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా వారికి అవగాహన కల్పించారు. అంతే కాకుండా కాలనీల్లో ఉంటూ చదువుకునే చిన్నపిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వ పక్షాన సహకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామాయంపేట సీడీపీవో జ్యోతిర్మయి, ఎన్‌జీవో కార్యకర్త సునీతతో, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న జ్యోతిపద్మ

'బుడగ జంగాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

తూప్రాన్‌రూరల్: రాష్ట్రంలో ఉన్న మూడు లక్షల మంది బేడ బుడగ జంగాలకు ఆర్థిక ప్రయోజనం కలిగేందుకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర బేడబుడగ జంగాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సిరిగిరి మన్నెం నాయకత్వంలో సోమవారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం ముందు బుడగ జంగాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం ఆర్డీవో మధుకు వినతి పత్రాన్ని అందజేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క బుడగ జంగాల కుటుంబాలకు మూడెకరాల భూమినికానీ, డబుల్‌బెడ్ రూం ఇంటిని నిర్మించి ఇవ్వడం కానీ జరగలేదని సిరిగిరి మన్నెం తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో తమ కులానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చే విధంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని, బుడగ జంగం కళాకారులకు జీవన భృతిని ఇవ్వాలని, దామాషా పద్ధతిలో అన్ని రంగాల్లో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గగనం వెంకటస్వామి, కార్యదర్శి చింతల దశరథ, తూప్రాన్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు కడమంచి పెంటయ్య, నర్సింహా, చంద్రం, రాంచంద్రం, బుచ్చయ్య, గోపాల్, నర్సింలు, దశరథం, శ్యాములు, దుర్గేశ్, రాములు, సాయిలు, అంజనేయులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న బేడ బుడగ జంగాలు

నంద్యాల ఉప ఎన్నిక విజయంపై టీడీపీ సంబురాలు

మనోహరాబాద్ (తూప్రాన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై టీడీపీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు పురం రవి ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు.

'ఫలించని కేసీఆర్ జోస్యం'

తూప్రాన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఓడిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సర్వే జోస్యం ఫలించలేదని టీడీపీ మండల అధ్యక్షుడు మాచిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ నియోజకవర్గాలపై చేపట్టిన సర్వేలు కూడా ఇదే జోస్యంలాగా ఉంటుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సర్వేల పేరుతో కేసీఆర్ ప్రకటనలు చేస్తున్నట్లు కృష్ణారెడ్డి ఆరోపించారు.

'ఎరుకల కులస్తులకు సీమ పందులు అందించాలి'

చేగుంట: తెలంగాణ ఎరుకల కులస్తులకు జీవనోపాధి కోసం సీమ పందులను అందించాలని ఏకలవ్య ఎరుకలసంఘం మండలశాఖ అధ్యక్షుడు పుర్ర లక్ష్మణ్ తెలిపారు.శ్రీనివాస్,ఎల్లయ్య, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'పాత పనులకే కొత్త పూతలు'

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం శెట్టిపల్లిలో పాత అభివృద్ధి పనులకే కొత్త పూతలు వేసి సోమవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభోత్సవాలు చేయించి తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ నాయకులు శేఖర్, లింగం, రాజు, నర్సింలు, సిద్దిరాములు, హన్మంత్‌రెడ్డి, రాజు, ప్రవీణ్‌లు ఆరోపించారు.

సినిమాలు
వెంకటేశ్వర(తూప్రాన్)
నేనే రాజు నేనే మంత్రి
పావని(వెల్దుర్తి)
ఫిదా

కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలి

• భారీ బ్లాస్టింగ్‌లతో ఇబ్బందులు
• ప్రజావాణిలో గ్రామస్థుల ఫిర్యాదు

తూప్రాన్: తూప్రాన్ మండలం ఘనపూర్‌లో కంకర మిషన్లు భారీ బ్లాస్టింగ్‌లకు పాల్పడుతున్న కంకర క్రషర్లపై చర్యలు తీసుకోవాలని ఘనపూర్ గ్రామస్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం తూప్రాన్‌లో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఇందులో నాలుగు దరఖాస్తులు రాగా, ఘనపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా భారీ బ్లాస్టింగ్‌లు చేపడుతున్నట్లు కంకర మిషన్లపై చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. అలాగే ఘనపూర్‌లో భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డుపై గుంతలు పడి బురదమయంగా తయారైనట్లు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ అనుమతిలేకుండా డాంబర్ ప్లాంటు అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఆ కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. తూప్రాన్‌కు చెందిన ఎలాగౌని వీరాగౌడ్ సర్వేనంబర్ 662/2లో పట్టా మార్పిడి చేయాలని దరఖాస్తు చేశారు. ఘనపూర్‌కు చెందిన బిట్ల పోచయ్య తన 7 గుంటల భూమి ఆన్‌లైన్ మీసేవ పహణిలో రావడంలేదంటూ దరఖాస్తు చేశాడు. ఇందులో డిప్యూటీ తహసీల్దారు అర్చన, ఈవోపీఆర్డీ రాఘవరావు పాల్గొన్నారు.



మనోహరాబాద్ ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



చేగుంట ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న మహిళలు

మనోహరాబాద్‌లో

మనోహరాబాద్: మనోహరాబాద్‌లో సోమవారం ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కోటాజీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. మనోహరాబాద్ ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని కూచారం తండాలో రైతు సమగ్ర సర్వే సందర్భంగా పూర్తిస్థాయిలో నమోదు చేసుకోలేదని తండావాసులు దరఖాస్తులు చేశారు. తమను నమోదు చేసుకోవాలని, విజ్ఞాపనలో కోరారు. మరోకరు పట్టామార్పిడి కోసం దరఖాస్తు చేశారు. ఇందులో తహసీల్దారు నజీబ్ అహ్మద్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చేగుంట, నార్సింగిలో

చేగుంట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి బాధితులు దరఖాస్తులు అందజేస్తున్నారు. మండల కేంద్రమైన చేగుంట, నార్సింగిలలో సోమవారం మండల ప్రత్యేకాధికారులు వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజావాణిలు నిర్వహించారు. చేగుంటలో 9 దరఖాస్తులు రాగా డబుల్ బెడ్రూంల కోసం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. నార్సింగిలో డబుల్‌బెడ్రూంల కోసం, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. చేగుంట తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఈవోపీఆర్డీ ఉమాదేవి, నార్సింగి తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులు హక్కుల కోసం పోరాటం చేయాలి

• జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య



ప్రవీణ్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆర్. కృష్ణయ్య

తూప్రాన్: బీసీ విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం తూప్రాన్ డివిజన్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా భావనీ ప్రవీణ్‌యాదవ్‌ను నియమించారు. నియామక పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ అందుకు గ్రామ, మండల స్థాయిల్లో కమిటీలతో నిర్మాణం చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడిగా నియామకమైన భావనీ ప్రవీణ్‌యాదవ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం బలోపేతం చేసేందుకు శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి అరుణ్‌యాదవ్, మండల నాయకులు భానుయాదవ్, మహేశ్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

గీతాస్కూల్‌లో మీజిల్స్, రుబెల్లా టీకా



గీతాస్కూల్‌లో విద్యార్థులకు టీకా వేస్తున్న ఏఎన్ఎం

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలోని గీతాస్కూల్‌లో సోమవారం మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం చేపట్టారు. పీఎంవో వైద్యాధికారి డా. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. హెల్త్‌ఎడ్యుకేటర్ అనిత పర్యవేక్షణలో ఏఎన్ఎం నాగమణి, విజయలక్ష్మి, ఆశ వర్కర్లు టీకా కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలోని 2500 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. టీకాతో భవిష్యత్తులో విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధులు సోకవన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు బి. రాఘవేందర్‌గౌడ్, కే. నారాయణగుప్త, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఖాతాదారులతో కిక్కిరిసిన బ్యాంకులు

చేగుంట: వరుసగా మూడురోజుల పాటు సెలవుదినాలు రావడంతో బ్యాంకుల ముందు ఖాతాదారులు బారులుతీరి నిలబడ్డారు. మండలకేంద్రమైన చేగుంటలోని గ్రామీణ వికాస్‌బ్యాంక్‌తో పాటు ఆంధ్రాబ్యాంకు, స్టేట్‌బ్యాంక్‌ల ముందు వినియోగదారులు క్యూలైన్లలో నిలబడ్డారు. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం, 4వ శనివారం, ఆదివారం బ్యాంకులు మూసి ఉండడంతో కార్యకలాపాలు లేకపోవడంతో సోమవారం రోజు బ్యాంకుల ముందు ఖాతాదారులు భారీ సంఖ్యలో నిలబడ్డారు.

భూసర్వే రికార్డుల పరిశీలన

చేగుంట: రెవెన్యూ రికార్డుల్లో ఉన్న తప్పుఒప్పుల పరిశీలన కోసం సర్వే నిర్వహించారు. చేగుంటతో పాటు పెద్దశివనూర్, గొల్లపల్లి, వల్లభాపూర్ గ్రామాలలో తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయంలో ఉన్న రికార్డులకు, రైతుల వద్ద ఉన్న ఏవైనా తేడాలున్నాయా అని పరిశీలించారు. తప్పుఒప్పులను సరిదిద్ది కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఆన్‌లైన్ జాప్యం కారణంగా త్వరితగతిన సర్వే వివరాలు నమోదు చేయలేకపోతున్నామన్నారు. ఈపరిశీలనలో వీఆర్వోలు ఆగమయ్య, కిష్టయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధికల్పనకు అధికారుల కౌన్సెలింగ్

నార్సింగి(చేగుంట): మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామంలోని సరోజినీ నగర్ కాలనీ వాసులతో మహిళా సంక్షేమాధికారులు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు శిశుసంక్షేమశాఖ పీడీ జ్యోతిపద్మ జప్తిశివనూర్‌లోని సరోజిని నగర్‌లోని ప్రజలతో ముచ్చటించారు. సరోజిని నగర్ కాలనీలో నివాసముంటున్న 15 మంది మహిళలకు చుట్టుపక్కల ఉన్న ఫ్యాక్టరీలలో ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేస్తూ వారిలో అర్హులైన వారికి ఒంటరి మహిళల పింఛన్ ఇప్పించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఎస్ఎస్‌సీ, ఇంటర్ చదివిన వారికి జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తున్నట్లు, డిగ్రీ, పీజీ చేసిన యువకులకు మంచి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా వారికి అవగాహన కల్పించారు. అంతే కాకుండా కాలనీల్లో ఉంటూ చదువుకునే చిన్నపిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వ పక్షాన సహకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామాయంపేట సీడీపీవో జ్యోతిర్మయి, ఎన్‌జీవో కార్యకర్త సునీతతో, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న జ్యోతిపద్మ

'బుడగ జంగాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

తూప్రాన్‌రూరల్: రాష్ట్రంలో ఉన్న మూడు లక్షల మంది బేడ బుడగ జంగాలకు ఆర్థిక ప్రయోజనం కలిగేందుకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర బేడబుడగ జంగాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సిరిగిరి మన్నెం నాయకత్వంలో సోమవారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం ముందు బుడగ జంగాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం ఆర్డీవో మధుకు వినతి పత్రాన్ని అందజేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క బుడగ జంగాల కుటుంబాలకు మూడెకరాల భూమినికానీ, డబుల్‌బెడ్ రూం ఇంటిని నిర్మించి ఇవ్వడం కానీ జరగలేదని సిరిగిరి మన్నెం తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో తమ కులానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చే విధంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని, బుడగ జంగం కళాకారులకు జీవన భృతిని ఇవ్వాలని, దామాషా పద్ధతిలో అన్ని రంగాల్లో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గగనం వెంకటస్వామి, కార్యదర్శి చింతల దశరథ, తూప్రాన్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు కడమంచి పెంటయ్య, నర్సింహా, చంద్రం, రాంచంద్రం, బుచ్చయ్య, గోపాల్, నర్సింలు, దశరథం, శ్యాములు, దుర్గేశ్, రాములు, సాయిలు, అంజనేయులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న బేడ బుడగ జంగాలు

నంద్యాల ఉప ఎన్నిక విజయంపై టీడీపీ సంబురాలు

మనోహరాబాద్ (తూప్రాన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై టీడీపీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు పురం రవి ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు.

ఫలించని కేసీఆర్ జోస్యం

తూప్రాన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఓడిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సర్వే జోస్యం ఫలించలేదని టీడీపీ మండల అధ్యక్షుడు మాచిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ నియోజకవర్గాలపై చేపట్టిన సర్వేలు కూడా ఇదే జోస్యంలాగా ఉంటుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సర్వేల పేరుతో కేసీఆర్ ప్రకటనలు చేస్తున్నట్లు కృష్ణారెడ్డి ఆరోపించారు.

'ఎరుకల కులస్తులకు సీమ పందులు అందించాలి'

చేగుంట: తెలంగాణ ఎరుకల కులస్తులకు జీవనోపాధి కోసం సీమ పందులను అందించాలని ఏకలవ్య ఎరుకలసంఘం మండలశాఖ అధ్యక్షుడు పుర్ర లక్ష్మణ్ తెలిపారు.శ్రీనివాస్,ఎల్లయ్య, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'పాత పనులకే కొత్త పూతలు'

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం శెట్టిపల్లిలో పాత అభివృద్ధి పనులకే కొత్త పూతలు వేసి సోమవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభోత్సవాలు చేయించి తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ నాయకులు శేఖర్, లింగం, రాజు, నర్సింలు, సిద్దిరాములు, హన్మంత్‌రెడ్డి, రాజు, ప్రవీణ్‌లు ఆరోపించారు.

ఆదర్శ పల్లెలు

ఆ పల్లెలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛ గ్రామాలుగా నిలిచాయి. ఒకటి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సలాఖ్‌పూర్ కాగా, మరొకటి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఉసిరికపల్లి.

అభివృద్ధిలో దూసుకుపోతున్న గ్రామాలు • ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో ముందు
వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు • హరితహారంలో మొక్కల సంరక్షణ


సలాఖ్‌పూర్ రోడ్డు

స్వచ్ఛ సలాఖ్‌పూర్

మద్దూరు : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామం అన్నింటా ఆదర్శంగా నిలుస్తోంది. సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు సూచనలతో గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ కామిడి రజిత ప్రదీప్‌రెడ్డి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామంలో 3,500 జనాభాతో 10 వార్డుల్లో 2500 ఓటర్లు ఉన్నారు. 300 ఇళ్లున్నాయి. 200 పైగా చిన్నసన్నకారు రైతులున్నారు.

అందరూ కలిసికట్టుగా

ప్రభుత్వం వంద శాతం ఇంటిపన్నులు వసూళ్లు చేసిన గ్రామపంచాయతీలకు ప్రోత్సాహక బహుమతి కింద గ్రామాభివృద్ధికి రూ.3 లక్షలు అందిస్తామని జారీ చేసిన ఆదేశాలను స్ఫూర్తిగా తీసుకున్న సర్పంచ్ ఇంటింటికీ అవగాహన కల్పించి గ్రామస్థులను చైతన్యం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకంటే ముందుగా వంద శాతం పన్నులు వసూళ్లు చేసి డీపీవో సురేష్‌బాబుతో ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకున్నారు. రోజురోజుకూ పడిపోతున్న భూగర్భజలాల సంరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతల బృహత్తర కార్యక్రమాన్ని పట్టుదలతో చేపట్టారు. వృథా నీటిని అరికట్టేందుకు ఇంటింటికీ ఇంకుడు గుంతలను నిర్మించారు. వందశాతం పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. దీంతో పాటు ఆరుబయట మలమూత్రాదులతో పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇస్తున్న ప్రోత్సాహంతో సంపూర్ణ పారిశుధ్యాన్ని సాధించేందుకు నడుంబిగించారు. సొంతంగా సిమెంట్ ఇటుకలను తయారు చేసి పనుల్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు గ్రామస్తులు కృషి చేశారు. 263 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయించారు. గ్రామస్థుల సహకారంతో బహిరంగ మలమల మూత్ర విసర్జన చేస్తే 500 జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించి సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి వచ్చే రహదారికి ఇరువైపులా నాటిన 1,250 మొక్కలను సంరక్షించుకోవడంతో పాటు గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల, కార్యాలయాల్లో 25 వేల మొక్కలను నాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు.

చిన్నసన్నకారు రైతుల పశువుల సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పాకల(వసతి)నిర్మాణాలను రైతుల దరిచేర్చేందుకు దృష్టిసారించి 20 పశువుల షెడ్లు, 30 గొర్రెమేకల షెడ్ల మంజూరుకు అధికారులకు ధరఖాస్తు చేయించి షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి పనుల్ని వేగవంతంగా పూర్తిచేయిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్‌ను సహకరిస్తున్న గ్రామస్థులను అధికారులు అభినందిస్తున్నారు.





సలాఖ్‌పూర్ ప్రధాన రోడ్డులో నాటిన చెట్లకు ఏర్పాటు చేసిన ట్రీగార్డులు, గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం

గ్రామస్థుల సహకారంతోనే గ్రామాభివృద్ధి



బంగారు తెలంగాణ కోసం పాటు పడుతున్న ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. అధికారుల ప్రోత్సాహంతో ముందుకెళుతున్నాం. ఇంటింటికీ ఇంకుడుగుంతల నిర్మాణం, వందశాతం పన్నుల వసూళ్లు, సంపూర్ణ పారిశుధ్యంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణాలు, భవిష్యత్తు తరాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హరితహారాన్ని, రైతుల పశువుల సంరక్షణకు అందిస్తున్న షెడ్ల నిర్మాణాలను గ్రామస్థుల, అధికారుల సహకారంతో సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహక బహుమతులను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం.

-కామిడి రజిత,
సలాఖ్‌పూర్ సర్పంచ్

ఉత్తమ పల్లె ఉసిరికపల్లి

మనూరు: నూతనంగా ఏర్పడిన పంచాయతీ గ్రామస్థులంతా చేయిచేయి కలిపి కృషి చేయడంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తుంది. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం ఉసిరికపల్లి గత పంచాయతీ ఎన్నికలో నూతనంగా ఏర్పడింది. గ్రామంలో 137 కుటుంబాలకు 1300 జనాభా ఉంది. గతంలో ఈ గ్రామం రాయిపల్లి పంచాయతీకి అనుబంధంగా ఉండేది. ఈ పల్లె మంజీర నదిలో ముంపునకు గురికావడంతో పునరావాసం కింద గ్రామాన్ని నూతనంగా నిర్మించారు. గతంలో ఈ గ్రామం అరకొర సౌకర్యాలతో ఉన్నప్పటికీ ప్రస్తుతం సర్పంచ్ ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. అభివృద్ధే ధ్యేయంగా గ్రామస్థులను మమేకం చేశారు. ముందుగా గ్రామ సభలు నిర్వహించి ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మించారు. అదే విధంగా ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు సైతం నిర్మించారు. హరితహారంలో భాగంగా ప్రతి వీధిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. వీటిని సంరక్షించుకోవడానికి పంచాయతీ నిధుల ద్వారా ప్రతి మొక్కకు ట్రీగార్డ్‌ను ఏర్పాటు చేశారు. వీధుల్లో ఎల్ఈడీ బల్బులు వెలగడంలో రాత్రి సమయంలో పట్టణ ప్రాంతంలా అందంగా కనిపిస్తుంది. స్వచ్ఛ భారత్ ద్వారా ప్రభుత్వం చెత్తను తొలగించడానికి రిక్షాను అందజేశారు. పారిశుధ్య కార్మికుడిని నియమించి గ్రామంలో చెత్త తొలగిస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రతి వీధిలో మినీవాటర్ ట్యాంక్ నిర్మించారు.


వాటర్ ట్యాంక్



మనూరు మండలంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నాటిన మొక్కలకు ఏర్పాటు చేసిన ట్రీగార్డు




గ్రామంలోని చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు, నిర్మించిన మరుగుదొడ్డి

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి



గ్రామంలో అందరి సహకారంతో చేయి చేయి కలిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాను. చిన్న పంచాయతీకి వస్తున్న కొద్దిపాటి నిధులతోనే సమస్యలను పరిష్కారం చేస్తున్నాం. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు కేటాయిస్తే గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తాం.

- ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు,
సర్పంచ్ ఉసిరకపల్లి

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం

గ్రామస్థుల సహకారంతో ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను నిర్మించాం. గ్రామంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవడానికి ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేశాం. మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఉసిరికపల్లి ఆదర్శంగా గ్రామంగా ఎంపిక దశలో ఉంది.

- రాజశేఖర్‌రెడ్డి,
పంచాయతీ కార్యదర్శి



మరువకుమా మాతృభాష

నేడు తెలుగు భాషా దినోత్సవం

- తేట తెలుగుకు ప్రాచీన హోదా
- తెలుగు భాషను కాపాడాలి : పలువురు రచయితలు

హుస్నాబాద్ : ఆణిముత్యాల్లాంటి గుండ్రని అక్షరాలు కలిగిన విశిష్టమైన భాష తెలుగు. దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషను కీర్తించారు. ప్రాచీన కవితల నుంచి ఆధునిక పోకడల వరకు అలరారు తున్న భాష తెలుగు. తేనెల తేటల తీయని తెలుగు భాషగా, గొప్ప సాహిత్యానికి ఆయువు పట్టుగా తెలుగు ప్రముఖ స్థానాన్ని పొందింది. మాతృ భాషలో ఉండే మాధు ర్యాన్ని అవగాహన చేసుకొని పరదేశీయులు సైతం తెలుగు భాషను ఎంతగానో అభిమానించారు. తెలుగు అక్షరాలు, పదాల్లో ఉన్న మాధుర్యం మరే ఏ ఇతర భాషల్లో కనిపిం చదు. ఏ భాష వారైనా తెలుగును సులువుగా నేర్చు కునే విధంగా ఉంటుంది. భారతీయ భాషలన్నింటికీ చరిత్ర ఉంది. 2008 అక్టోబర్‌లో తెలుగుకు ప్రాచీన హోదా ఏర్పడింది. తెలుగు భాషలో గ్రాంధికానికి స్వస్తి చెప్పి వ్యవహారికానికి నాంది పలికిన ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఆగస్టు 29 సంద ర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. నేడు ఇంగ్లిష్ మోజులో పడి తెలుగు భాషా గౌరవాన్ని తగ్గి స్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన నిర్వహించాలని కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు ఇంగ్లిష్ మీడియం స్కూల్స్‌తో పోటిపడి ప్రభుత్వ పాఠశాలలు సైతం ఇంగ్లిష్ మాధ్యమంలో తరగ తులను బోధిస్తున్నాయి. ఇదే విధానం కొనసాగితే రానున్న కాలంలో మాతృభాషా కాస్త మృతభాషగా మారే ప్రమాద ముందని సాహితీవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుతో పాటు తెలంగాణ మాండలికాలను, యాస భాష లను రక్షించుకోవాలని మాతృ భాష దినోత్సవం సందర్భంగా పలువురు రచయితలు అభిప్రాయం వ్యక్తంచేశారు.



గిడుగు రామమూర్తి

అధికార భాషా సంఘం బాధ్యతను విస్మరించింది



తెలుగు భాష రక్షణలో అధికార భాష సంఘం బాధ్యతలను విస్మరించింది. మాతృ భాషలోనే విద్యాబోధన చేయాలని అనేక కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు ప ట్టించుకోలేదు. ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలతో పోటీ పడి ప్రభుత్వ బడుల్లోనూ ఇంగ్లిష్ మాధ్యమాలు తీసుకరావడం వల్ల ఇప్పటి తరానికి తెలుగు భాషను దూరం అవుతుంది. భాషా శాస్త్రవే త్తలు చెప్పిన ప్రకారం 40 శాతం మంది ఈ భాషకు దూరమైతే భవిష్యత్తులో తెలుగు భాష మృత భాష అవుతుంది. ప్రభుత్వ శాఖల్లో ఉత్తర్వులన్నీ తెలుగులోనే వచ్చే విధంగా సర్కారు కృషి చేయాలి.

- వి.మల్లేశం, తెలంగాణ సాహితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

తెలుగు భాషను తప్పని సరిచేయాలి



తెలుగు భాష పరిస్థితి రోజురోజుకి దారుణంగా మారుతోంది. ఆంగ్ల భాష పట్ల మమకారం ఉన్నా అందులో ప్రావీణ్యం సంపాదించుకుని తెలుగుపై దృష్టి సారించాలి. మాతృభాషను మాత్రం మరువకూడదు. తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర భాషను ప్రాథమిక స్థాయి నుంచి తప్పని సరి చేసింది. వారికుండే మాత్ర భాష అభిమానం మన పాలకుల్లో కొంత ఉన్నా నేడు ఈ పరిస్థితి దాపురించేది కాదు. మన రాష్ట్రంలో కూడ ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాష బోధనను ప్రభుత్వం తప్పని సరిచేయాలి.

- శ్రీదాస్యం లక్ష్మయ్య,
ఉదయ సాహితీ అధ్యక్షుడు, హుస్నాబాద్

ప్రపంచీకరణతో కనుమరుగు



భావ వ్యక్తీకరణకు భాష ఒక సాధనం. నేడు ప్రపంచీకరణతో స్థానిక భాషలన్నీ కాలగర్భంలో కలిసిపోతున్నాయి. తెలుగు సంస్కృతి, సంప్ర దాయాలు, కళలు, జీవన విధానాన్ని వ్యక్తీకరించుటకు మాతృభాష మహో న్నతమైన పాత్ర పోషిస్తుంది. మాతృభాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

- పొన్నాల బాలయ్య,
తెలంగాణ రచయితల సంఘం
సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

మాతృభాష పునాదులపై సంస్కృతి నిర్మాణం



మాతృభాష పునా దులపై సంస్కృతి, సంప్రదాయ, నైతిక విలువలు నిర్మించబ డుతాయి. జాతికి పట్టు గొమ్మ మాతృ భాష. పరభాష నేర్చుకోవడానికి మాతృభాషనే పునాది. తెలుగు భాషను కాపాడుకోవాలి. రానున్న తరాలకు రాచబాట వేయాలి.

- నాదమునుల రామారావు,
తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షుడు

విద్యార్థులకు వరం విద్యాలక్ష్మి పథకం


ఉన్నతవిద్యకు కేంద్ర ప్రభుత్వం చేయూత ● రుణాలు అందించేందుకు ప్రత్యేక పోర్టల్

అక్కన్నపేట: నిరుపేద ప్రతిభావంతులు ఉన్నత విద్య ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందజేసుందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర మంత్రి ఆరుణ్‌జైట్లీ 2015-16 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో విద్యా లక్ష్మి పథకం ప్రవేశపెట్టారు. గత ఏడాది ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఉండాల్సిన అర్హతలు, విధి విధానాలు ఇలా ఉన్నాయి.



ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

బ్యాంకు రుణాలను పొందాలనుకునే వారు హెచ్‌టీటీపి. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విద్యాలక్ష్మిడాట్‌కమ్.ఇన్ అనే ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ వెబ్‌సైట్ మొదటి పేజీలో రిజిస్టర్ బాక్సును క్లిక్ చేయాలి. ఆ వెంటనే మరో బాక్సు వస్తుంది. అందులో అడిగిన పేరు, ఇతర వివరాలను నమోదు చేయాలి. దారి ఆధారంగా మరో బాక్సు తెరువాలి. అందులో ఫిపల్ సింగల్ ఫామ్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఆ తరువాత మూడో బాక్సును తెరిచి అప్లైమల్టీపుల్ బాక్సును క్లిక్ చేయాలి. ఏ బ్యాంకు ద్వారా రుణం పొందాలనుకుంటున్నారో సంబంధిత బ్యాంకు దర ఖాస్తు పూర్తి చేసుకుని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. తరు వాత దరఖాస్తు ఏ స్థితిలో ఉంది, రుణం ఎప్పుడు వస్తుంది, ఏ మేరకు ఇస్తారు అనే వివరాలను ఎప్పటికప్పుడు ఈ వెబ్‌సైట్‌లోనే పాస్‌వర్డు ఆధారంగా తెలుసుకునే వీలు ఉంటుంది. కెనరా, యూనియన్, ఆంధ్రా, ఐడీబీఐ, యూబీఐ, పంజాబ్ నేషనల్, బీవోబీ, హెచ్‌డీఎఫ్‌సీ తదిరత బ్యాంకులున్నాయి.



విద్యాలక్ష్మి వెబ్‌సైట్

ఆర్థిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో

విద్యారుణాలు అందించే ఈ ప్రత్యేక పోర్టల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది. ఉన్నత విద్య మానవవనరుల అభివృద్ధి శాఖలు, భారతీయ బ్యాంకుల సంఘం (ఐబీఎ) సంయుక్త భాగస్వామ్యంతో పర్యవేక్షి స్తారు. రూ.4.5 లక్షల ఆధాయం ఉన్న కుటుంబ దేశీయ విద్యారుణం తీసుకుంటే ప్రభుత్వమే భరిస్తుంది. రూ.7.5 లక్షల వరకు పదిశాతం, ఆపైన దాటితే 10.75శాతం వడ్డీ విధిస్తారు. దేశీయ విద్యకు రూ.10 లక్షల వరకు ఇస్తారు. రూ.4లక్షల వరకు ఏవిధమైన సెక్యూరిటీ లేకుండా రుణం మంజూరు చేస్తారు. ఆ మొత్తం దాటితే రూ.7.50 లక్షల వ రకు మూడో వ్యక్తి నుంచి వ్యక్తిగత హామీ తీసుకుంటారు. అధి కూడా దాటితే ఆస్తులను హామీగా ఇవ్వాల్సి ఉంటుంది. విదేశీ విద్యకు రూ.15 లక్షల నుంచి 60 లక్షల వరకు అందజేస్తారు. ఎస్‌బీఐవో ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, ఇతర విశ్వవిద్యాలయాల్లో సీట్లు వచ్చినా వారికి రూ. 1.5 కోట్ల వరకు రుణం ఇచ్చే అవకాశం ఉంది.

ధ్రువీకరణ పత్రాలు ఉండాలి

విద్యార్థి చదివిన విద్యాసంస్థ నుంచి బదిలీ ధ్రువపత్రం, మార్కుల జాబితాలు ఇప్పటివరకు పొందిన ఉపకార వేతన వివరాల పత్రాలు, ఉన్నత విద్యార్యాంకు కార్డు, ప్రవే శ అనుమతి పత్రాలు ఉండాలి. అలాగే చేయాల్సిన కోర్సు, ఫీ జుల అంచనా వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.



The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

